#109

# స్రవంతి


సాహిత్య మాస పత్రిక







సంపాదకులు:-
శ్రీ ఆంజనేయ శ
శ్రీ నారాయణరెడ్



-4-0

దక్షిణ భారత హిందీ ప్రచార స



హిందీ మహా విద్యాలయం, విజయవాడలో నడచుచున్న
ప్రవీణతరగతి విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు.

శ్రీ ఇ. గోపాలరెడ్డి (తెలుగు ఉపాధ్యాయులు), శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి (ప్రధానోపాధ్యాయులు), శ్రీ ఆసూరి మరింగంటి వెంకటాచార్యులు (సహాయకులు) యీ ఛాయాచిత్రమునందు గలరు.

Edited, Prin...
Hyderabad-4 & .

ఫోన్: 2066
సంపుటి 6

టెలిగ్రామ్: హిందీసంఘ
సంచిక 7

# ప్రవంతి

సాహిత్య మాసపత్రిక

సంపాదకులు
వేమూరి ఆంజనేయశర్మ
సి. నారాయణరెడ్డి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర
6-2-959, ఖైరతాబాదు — హైద్రాబాదు - 4.

సంవత్సర చందా
రు. 3-0-0

అక్టోబరు,
1959

విడిప్రతి
రు. 0-4-0

**Recommended for use in all the public libraries and school libraries by the Director of Public Libraries, Andhra State, Madras, vide Proceedings Dis. No. 30/55 dated 6th January 1955.**

# ఈ సంచికలో

సంపాదకీయము :

# హిందీ నివేదిక

లోకసభలోనూ, రాజ్యసభలోనూ పార్లమెంటరీ హిందీ కమిటీ నివేదికపై కూలంకషంగా చర్చజరిగింది. ఈ చర్చ సందర్భంలో రాజభాషకు సంబంధించిన ప్రధాన విషయాలు చాలా బయటకు వచ్చినవి. హిందీ మాతృభాషగా లేని ప్రాంతాలవారు హిందీ మాట్లాడేవారి విషయమై చాలా అనుమానాలూ, సందేహాలూ కలిగి ఉన్నారు. హిందీకి వ్యతిరేకంగా అహిందీ ప్రాంతాలలో బయలుదేరిన ఉద్యమానికి ఈ అనుమానాలూ, సందేహాలూ ముఖ్యకారణమని చెప్పవచ్చును. ఫ్రాంక్ ఆంథోనీ లోకసభలో ప్రవేశపెట్టిన తీర్మానం సందర్భంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూగారు ఇంగ్లీషు విషయంలో విస్పష్టమైన ప్రకటనచేసి ఉన్నారు. హిందీ నివేదికపై చర్చ జరిగినప్పుడు ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాజభాష విషయమై వ్యాప్తిలో ఉన్న సందేహాలను పోగొట్టడానికి ప్రయత్నం చేశారు. ఉభయ సభలలోనూ శ్రీ గోవిందవల్లభ పంత్, శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూగారలు చేసిన ప్రకటనలు వాతావరణంలోని ఉద్రిక్తతను చాలావరకు తగ్గించి హిందీ నివేదికను సభ్యులందరూ ఏకగ్రీవంగా అంగీకరించినట్లు చేయగలిగినవి. కొద్ది రోజులలో పార్లమెంటరీ హిందీ కమిటీ నివేదికపై రాష్ట్రపతి తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. ఏమైననూ రాజ్యాంగం నిర్ణయించినట్లు హిందీ ప్రధాన రాజభాషగా అంగీకరింపబడగలదనీ, అహిందీ ప్రాంతాలవారు కోరినంతకాలం ఇంగ్లీషుకూడా హిందీతోపాటు రాజభాషగా అమలులో ఉండగలదనీ, మనం ఊహించవచ్చును. హిందీ రానంతమాత్రంచేత ప్రభుత్వోద్యోగాలలో పక్షపాతం చూపించబడదు. ప్రభుత్వ కార్యకలాపాలలో హిందీ, ఇంగ్లీషూ రెండును రాజభాషలుగా ఉండగలవు. అహిందీ ప్రాంతాలవారు తమ అభిప్రాయాన్ని మార్చుకొని హిందీని రాజభాషగా అంగీకరించి ఇంగ్లీషుతో మాకు పని లేదని చెప్పిననాడు ఇంగ్లీషు మన దేశాన్నుంచి తొలగిపోగలదు. కనుక

దక్షిణ దేశంలో ఇక హిందీకి వ్యతిరేక వాతావరణం ఉండదని విశ్వసిస్తు న్నాము. ఈ స్థితిలో హిందీ ప్రచార సంస్థల బాధ్యత ఎక్కువవుతూ ఉన్న దని మనవిచేస్తున్నాము. అహిందీ ప్రాంతాలలో హిందీ ప్రాముఖ్యాన్ని గురించి ప్రజలకు నచ్చచెప్పడం, హిందీలో పారిభాషిక శబ్దనిర్మాణానికి తోడ్పడడం. విరివిగా సాహిత్యసృష్టి చేయడం మొదలైన పనులన్నీ హిందీ సంస్థలు చేయవలసి ఉన్నది. ఈ బాధ్యతను హిందీ సంస్థలు గుర్తించి ఎక్కువగా కృషిచేయగలవని విశ్వసిస్తున్నాము.

ఇంగ్లీషు ఉన్నంతకాలం ప్రాంతీయ భాషలు అభివృద్ధికి రావడం కూడా కష్టసాధ్యమైనపని. ప్రాంతీయ భాషలు అభివృద్ధికి రావలెనన్నా, ప్రాంతీయ ప్రభుత్వ రంగాలలో ప్రాంతీయ భాషలకు తగిన ప్రాముఖ్యం లభించవలెనన్నా ఇంగ్లీషును మనం వదలిపెట్టక తప్పదు. ఇంగ్లీషును వదిలిపెట్టడానికి పూర్వం ప్రాంతీయ భాషలలోకూడా తగినన్ని పారిభాషిక శబ్దాలను నిర్మాణం చేసికొని ఇంగ్లీషు లేకపోయినా ప్రభుత్వ యంత్రాంగం నడిచేటట్లు చూసుకొనవలసిన బాధ్యత కూడా మనమీద ఉంటున్నది. ప్రాంతీయ భాషావ్యాప్తికి పనిచేసే సంస్థలు ఈ విషయాన్ని గుర్తించ గలవనీ, ఇంగ్లీషుభాష తొలగిపోయి ఆస్థానం ప్రాంతీయ భాషలకు తగి నంత తొందరలో లభించునట్లు కృషిచేయగలవనీ విశ్వసిస్తున్నాము.

★

కవిత :

# వర్షాశ్రీ

— శ్రీ వినగిన నరసింహస్వామి

భూమహిళా మనఃప్రమదభోగము, సెకదగిల్చు వేసవులా
లా మదమత్తకుంజరవిలాసము, గర్జనినాదమర్దల
గ్రామము, చంచలాధ్వజము, రాజపదోద్ధతవైభవమ్ముగా,
కామిజనప్రియమ్ము ఘనకాల ముపాగతమయ్యె, ప్రేయసీ!

ఒకయెడ మేచకోత్కరములద్రిశిఖాగ్ర నిలసితాంతకాంతులన్
కొకయెడ భిన్నకజ్జలమహోత్కరసన్నిభసత్త్వమూర్తులన్
కొకయెడ గర్భిణీస్తనముఖద్యుతి పరిధిశోభనమ్ములై;
సకల నభఃప్రదేశమును ఛన్నముఁ జేసె ఘనమ్ము, లంగనా!

సారెకు ఘుర్ఘురధ్వనులు సల్పుచు మబ్బులు మింటినిండ సం
చారము జేయ నంధతమసమ్ములు మూసిన రాత్రులందు; శం
పారుచిదర్శితాధ్వపదమంటి మనఃప్రియువాటి జేరుచు
న్నారు తమోఽభిసారిక లనంగుడు సాయముగా, తలోదరీ!

భయదగభీరదుర్భరరవస్తనయిత్నువులు గుండెద్రెల్పగా,
స్మయకరచంచలాచయము సంభ్రమవేగము సంఘటింపగా,
స్వయము, విలాసినీమణులు శయ్యలమీద, నిరంతరమ్ముగా
ప్రియుల కృతాపరాధులను బిగ్గ కవుంగిలిఁ జేర్తు, నెచ్చెలీ!

తెలితొగ పూవులం దెగడు తెల్లని మబ్బుల చుంబనమ్ములం
బులకలుదేరు నగ్మములు, పొంగుచు నెల్లెడ బారు నిర్ఝర
మ్ములు, పురి విప్పి నృత్యమున ముగ్గి తటమ్ముల వ్యాకులించు నె
మ్ములు గల భూధరమ్ములు సముత్సుకతం బొడమించు, మానినీ!

ముందు నవాంబుదాంబువుల ముద్దిడి, అర్జున సర్జ కేతకీ
బృందములం గదల్చి, విహరించి కదంబక వాటి, తత్సుమ
స్యందిపరీమళోర్మికల స్నానములాడుచు వీచు వాయు వే
మందుని డెందమందు రసమాధురి నింపదు నేడు, సుందరీ!


పూంచిన నీప భూజముల పొంగులు చిందువిధాన, మారుతో
ర్మిచలితద్రుమశాఖికల నృత్యముజేయువిధాన, కేతకి
సూచుల శుభ్రదీధితుల సుస్మితమూనువిధాన, నవ్య వా
స్సేచన శాంతతా పవనసీమలు తోచును, కుంజలోచనా!

గురుకటి సూక్ష్మపాండురదుకూలము, లున్నతమాంసలస్తనో
పరితటిహారయష్టి, సవిభంగ మనోజ్ఞవళిత్రయీ భరం
ధరతను మధ్యదేశముల నవ్య పయఃకణ సేచనోద్గత
స్ఫురదురురోమరాజి విరిబోడులు దాల్తురు నేడు, కామినీ!

నవ జలబిందు సంగ సుమనఃస్థితి శైత్యము పొంది, పుష్ప ప
ల్లవభర నమ్రశాఖులకు లాస్యము నేర్పుచు, కేతకీ రజో
భవ మధు గంధవీచికలు పారణజేసి; నిరంకుశమ్ముగా
పవనము గొంగిలించును ప్రవాసుల డెందములెల్ల, భామినీ!

తతగుణ సుందరమ్ము, వనితా మృదు మానసహారి, భూరుహ
వ్రతతి లతాప్రసూనభర బాంధవతుల్యము, ప్రాణిసంచయ
ప్రతిపద జీవభూత మిది వారిదకాలము నిర్వికార మా
యత హితవాంఛితమ్ము లభయమ్ము గొసంగుత మీకు, సర్వదా!

*[ఆంధ్రీకృత "ఋతుసంహార" కావ్యమునుండి.]*



వ్యాసము :

# ఈ దశాబ్దపు తెలుగు కవిత

— శ్రీ సుప్రసన్న

ఒక్కొక్క సాహిత్యములో ఒకానొక కాలములో కొందరు కవులు నాటి కవితాస్వరూపమును తీర్చెదరు. వారందరొక సన్నిహితకాలమునకు చెందినవారై యుందురు. వారందరి కావ్యములలో ప్రత్యేకమైన స్వయంవ్యక్తిత్వముతో బాటు ఒక ప్రత్యేకమైన సామాన్య లక్షణముండును. వారందరు ఒక తరమునకు చెందినవారు. స్థూలముగా చూచినప్పుడు ఆ కాలములో వ్రాయుచున్న కవు లందరును ఆ తరమునకే చెందినవారుగా చెప్పెదరు. కాని అంతకు పూర్వమే తమ ప్రతిభచేత ఒక స్థానమునకు చెంది, ఒక మార్గమును నిర్ణయించుకొని ఆ మార్గమున రచనము చేయుచున్నవారు తమ కాలమునకు తరువాత రచనము కొనసాగించినను ఆ తరమునకు చెందినవారుగా పరిగణింపబడరు. ఆ యా కవులు తమ రచనలోని ఒక స్థాయి నే కాలమున అందుకొందురో ఆ కాలము, ఆ తరము ఆ కవులవిగా చెప్పబడును.

ఒక ఉద్యమము, ఒక జాతీయ సంఘటన, ఒక ఉజ్జ్వలమైన ప్రేరణ, ఒక ప్రతిభావంతుడైన ప్రస్తారకుడు అతఃపూర్వమున్న కవితా స్వరూపమును మార్చి క్రొత్త మార్గమును వేయును. మరియొక క్రొత్త మార్గ మేర్పడుదాక ఈ కాలమంతయు ఆ తరమునకు చెందినదే. ఈ కాల ఖండమునందు రచనము చేయు కవులందరిలోను ఆ సంఘటన లేక ఆ ప్రస్తారకుని వలన కవితలో కలిగిన మార్పు స్పష్టముగా గోచరించును. ఎవరో, ఎప్పుడో ఆ మార్గము చేత విసిగి నూతన మార్గమును నిర్మించువరకును ఈ అవసి తప్పదు.

ఆధునిక తెలుగు కవితలో ఇంతవరకు రెండు ఉద్యమములు సాగినవి. ఒకటి భావ కవులది. రెండవది అభ్యుదయ కవులది. మొదటి తరము కవులు 1920 నుండి 1935 వరకు రెండవతరము కవులు 1935 నుండి 1950 వరకు తెలుగుకవితను పరిపాలించినారు. ఈ రెండు ఉద్యమములును తెలుగు సాహిత్యములో చెరి పదిహేను సంవత్సరములు సాగినవి. మొదటి తరములో దాదాపు పది మంది కవులు వారి కావ్యములు నిల్చినవి. రెండవ తరము కవులలో శ్రీశ్రీ తరువాత ఇద్దరు—కాకపోతే—ముగ్గురు కవుల కావ్యములు నిల్చినవి. మొదటి తరము కవులలో అనుభూతియొక్క ఉన్మీలనము ప్రధానమైనది. రెండవ తరగతి కవులలో ఆవేశము మాత్రమే మిగిలినది.

ఆవేశమునందు బాహ్యమైన అభివ్యక్తి హెచ్చు. అనుభూతిలో అంతరమైన ఘర్షణమున్నది. ఆవేశమునం దభివ్యక్తమైన ఒత్తిడి అనుభూతిమార్గమునందు గోచరించదు. రెంటియందును భావమున్నది. ఆవేశములోని భావము మెరపువంటిది. అది పిడుగులు పడునట్లు చేయును. అది చంచలమైనది. దానికి స్థిరత్వములేదు. అనుభూతిలో భావమునకు చిరత్వమున్నది. భావము యొక్క నిరంతరమైన మననశీలత యున్నది. ఆ మననశీలత యధికమైనకొలది దాని స్పష్టత హెచ్చు. అనుభూతిలోని సాంద్రమైన భావమును నిరంతరము చర్వణ చేయుటవలన దానికొక సుస్థితి వచ్చును.

భావకవులయందు దీ యనుభూతి ప్రధానమైనది. లోకమునకన్న విశిష్టము, ఉన్నతము, ఉదాత్తము నైన యొక ఊహను వారు భావించుకొన్నారు. దానికొక రూపము కల్పింపనెంచినారు. దానివలన వారి కావ్యములు రసహేతువులైన వ్యభిచారిభావమున నాశ్రయించుకొని రచింపబడినవి. అవి మానవునిలో నిత్యములు కనుక నా కావ్యములు తరువాతివానికన్న నెక్కువకాలము దాటినను నిలిచియుండుట.

అభ్యుదయకవుల కావ్యములయందున్న యావేశము "వెఱ్ఱికేకలు, పుట్టెల వేడుకలు, శ్మశానభాషలు, విప్లవ శాసనములు" ఇట్లు తయారయినది. దానియందు కావ్యలక్షణమయిన పతితృ భావస్ఫోటనము లేదు. ఈ విషయములన్నియు హద్దుదాటిన మనస్సులో కల్పించుకొన్న వృథా వ్యధాసీమలుగా గోచరించినవి. ఒకానొక చైత్యమార్గమునకు చెందిన మనస్సు మేరదప్పిన ఊహలు ఎన్నివందలమంది వ్రాసినను వ్యక్తిత్వమైన స్పర్శ లేనివగుట పునరుక్తుల వలె, ఘుణాక్షరములవలె భాసించినవి.

ఈ లోపము నెఱిగిన ఈ కవులు తరువాత తరువాత ఆ ఆవేశమున ప్రధానముచేసి రచనలోని శిల్పము ద్వారా ఆకర్షింపజూచినారు. అంత్యప్రాసలు, విచిత్రములైన రూపకములు, శబ్దముల వికృతివలన సాధించిన హాస్యము, వాక్యముల నిర్మాణములోని అవకతవకవలన కొంత క్రొత్తదనము, అచ్చువేయుటలో ప్రదర్శించిన వైచిత్రి, ఈ రీతిగా సాగినది అభ్యుదయమార్గములోని మరికొంతదశ. ఈ దశలోనే కొన్ని ప్రతీకలు అవి రచయిత తనలోతాను తనకుమాత్రము తెలిసినవి ప్రయోగించుకొన్నారు. ఈ కవిత ఎవరికిని అంతుపట్టలేదు.

ఈ రెంటి నడుమనే మరికొందరు ప్రతీచి దిశలోకి కొన్ని భాషలలో సాగిన యరాచకములైన యుద్యమముల లాగుకొనిరాప్రయత్నించిరి. అదియు విఫలమైనది.

భావకవుల కావ్యములలో నున్న లోపము దానియందు వైయక్తికమైన భావము గాఢశీలములేని వానియందు చిక్కగా నభివ్యక్తి పొందలేక దానియందు పట్టకిపోవుట యన్న లోపమున్నది. నీవొక అలంకారమును ఉపయోగించినచో నది దానియొక్క యభివ్యక్తి కెక్కుట తోడుపడవలయును. కాకపోగా నది యేదోరే మన కంతుపట్టదు అన్నట్లుండరాదు.

"విరిజాజికన్నె నిద్దుర కన్నురెప్పల కాల్వలో నెత్తావికలలపాట"

ఈ మాటలో ఆపాట ఎట్టిది? అది నెత్తావి కలలపాట అనగా నెత్తావి పొందుకలలు, ఆ కలలలోని పాట యని నెత్తావిపొందు మధురమైన వాంఛ కలదైనచో ఆకలలోనిదాపాట. ఈ నెత్తావి విరజాజికన్నెయొక్క నిద్దుర కనురెప్పల కాల్వలుగట్టినది. కన్నె, సహజముగా పూవు, ఆమె వికసించలేదు. కనురెప్పల నిద్దురయున్నది. ఆ రెప్పలనుండి కాల్వలైనది నెత్తావి. నెత్తావిలో కలలూ ఆ కలలలో పాట. ఈ కలలు నిజముగా విరజాజివా? లేక దానితావివా? ఎవరివైనను కావచ్చును. ఇది యేమి యని యడిగినవానిని నీకు భావుకత లేదు పొమ్మనవచ్చును. ఒక పాట సత్పురుషుని యూహవలెనున్న దన్నచో నంత స్వచ్ఛముగానున్నదని, ఒక స్వప్నమువలె నున్నదన్నచో నంత స్పృహణీయముగా నున్నదని, ఒక విరజాజి వాసనవలె నున్నదన్నచో నంత మధురముగా నున్నదని భావన సేయవచ్చును. భగవంతుడిచ్చిన బుద్ధి యింతకన్న భావింపలేదుకదా; కవి యూహించినాడు కదా యనవచ్చును. కవి

యూహ కేవలము తనకు తెలిసిన కొన్ని మధురములైన యర్థముల ప్రతిపాదించి శబ్దముల కూర్చుటచేసెను. అంతకన్న నధిక మేమియు చేయలేదు. ఇది ఆయన భావనావిధియు కాదు. ఆయన యనుభూతిని సరిగా మననముచేసి యేదోయేదోయని తలంచి దానిని వ్యాఖ్యానముచేయ బూనుట వలన నీ యవస్థ వచ్చినది. ఇంతకును ఇదియొక మధురమైన పాటనుగూర్చి చెప్పుచున్నాడని తెలియుట దీని యందలి గుణము. ఈ గుణమును మీరినది యభ్యుదయ కవులలో ప్రతీకాత్మకమైన రచనా మార్గము. అందువలన వాని పత్తాలేకుండా నది పోయినది.

అంతకుముందరి తెలుగు కవులతో పోల్చినప్పుడు భావకవులతోనే తెలుగుభాషలోని కవుల వ్యుత్పత్తిశక్తి తగ్గుట యారంభించినది. సంస్కృతాంధ్ర భాషలయందు పూర్వము అఖండమైన పాండిత్యముండెడిది. వ్యాకరణము నుండి వేదాంతము వరకు వారు సర్వశాస్త్రములను కొంచమో గొప్పయో తెలిసియుండిరి. భావకవులకు విద్యావిధానము మారినది. ఆంగ్లేయ పాఠశాలలో చదువుకొన్నవారికి సంస్కృతభాష వచ్చుననుటకు వీలులేదు. తెలుగు భాష వారికొలది వారు చదువు కొన్నంతయే. వీరిలో కొందరు ప్రత్యేక పరిశ్రమ చేసినవారు లేకపోలేదు. భాషమీది అధికారము లేక వీరు తముకొదిన పరిచితమైన పదజాలముతో విస్తృతమైన రచన చేయలేకపోయిరి. ఈ కవులకు ఆంగ్లేయ కావ్యముల మీది మోజు, పట్టణ నాగరకత మీది మోజు కారణముగా అచ్చమైన తెలుగు భాషయొక్క ప్రయోగరహస్యములు తెలియరాలేదు.

ఈ వ్యుత్పత్తి దారిద్ర్యము తరువాతి కవులను మరింత బాధించినది. ఈ తరము కవులలో ఇద్దరో ముగ్గురో తప్ప సాధు శబ్దస్వరూపము తెలిసినవారు లేరని చెప్పవలెను. ఈ దారిద్ర్యమునకు మన విద్యావిధానములోని మార్పు మాత్రమే కాక ఉద్దిష్టఫలమునకు విరుద్ధముగా అలసభావము, నిర్లక్ష్యభావము, ప్రమాణరహితభావము భాషా విషయమున పెంచిన గిడుగువారి వ్యావహారిక భాషా వాదమే ప్రబలకారణమని చెప్పవలయును.

భావకవులు సర్వభాషలో ప్రచారములోనున్నవి పరిశాకిర సంయోజనములేసివి. ప్రబంధకవులు ప్రయోగించినవి కొన్ని మధురములైన శబ్దములను మాత్రమే గ్రహించి ఆ శబ్దపరిధిలోనే తమ కావ్యరచనము సాగించినారు. అభ్యుదయ కవులు ఆ పరిధి దాటి ఆ శబ్దముల చాలవరకు పరిహరించి కొన్ని హేషలు, ఘోషలు మొదలైన యర్థములలోని శబ్దములు కన్నీళ్ళకు సంబంధించిన పలుకుబడులు మాత్రము గ్రహించినారు. భావకవుల రచన విప్రలంభ శృంగార రసాభిముఖముగా సాగగా, సహృదయ కవుల రచన వీర, కరుణముల కభిముఖముగా సాగినది. ఇరువురును రససిద్ధిని పొందలేకపోయినారు.

కాని ఈ రెండు తరములవారి రచనలయందును రసాభివ్యక్తి జరుగలేదు. ఈ ఉద్యమములకు దూరముగానుండి రచన సాగించినవారి సాంప్రదాయికమైన కావ్యరచనము చేసి రసాశ్రయములైన రచనము చేసిరి. భావకవులనాడు సౌందరనందకర్తలు, అభ్యుదయకవుల కాలమున శివభారత, రాణాప్రతాపసింహ చరిత్ర కవులు ఈ రచనము చేసినవారు. కేవలము భావముల నాశ్రయించి రచనము సాగించిన కవులకన్న వీరి రచనలలో నియమన మెక్కువగా కావవచ్చినది.

కాలముతోబాటు తాము ను లాగుకొని పోబడి ఏమి వ్రాయుచున్నామో, ఎందుకు వ్రాయుచున్నామో తెలియక ఈ రెండు తరములవారు రచనము సాగించిరి. సౌందరనందాది కావ్యములు నవీన లక్షణమును తమలో కలుపుకొని సంప్రదాయ మార్గమున రచియింప బడినవి. అందువలననే వారి కావ్యములు రసాశ్రితములైనవి.

ఈ కావ్యములందు భావకవుల సాధారణములైన దోషములు కానరావు. క్వాచిత్కముగా ఏదో అతిలోకమైన క్రొత్తదానిని చెప్పవలెనన్న యుబలాటము తప్ప.

భావకవుల కాలమున రచనము ఒక శబ్దపరిధిలో నల్లే సాగినట్లు తరువాతను సాగినది. ఈ సాగుటలో వేయి సంవత్సరములుగా నవిచ్ఛిన్నముగా సాగిన తెలుగుభాషలోని అనంతము లైన శబ్దముల, పలుకుబడుల వాక్య నిర్మాణముల సంపత్తి వీరి కావ్యములయందు లేదు. భాషాస్వభావ లక్షణములేని వీరి కావ్యములు భావుకునకు పరభాషలోని రచనలవలె అంది యందని యనుభూతిదఫ్నములు కాలేకపోయినవి.

ఆంగ్లేయకవులు తమ భాషలో అభివ్యక్తీకరించిన భావముల జాతిభావములు తెలుగు కవులు తమ భాషలో వ్యక్తీకరించగా నా జాతిభావముల స్పర్శలేక తెలుగుభావకునకది యయో మయముగా గోచరించుటలో దోషములేదు. శ్రీ ఉమాకాన్త విద్యాశేఖరులు తమ గ్రంథములో చూపిన అయోమయము మొదలైన సర్వదోషములు వీరి కవితలలో నున్నవి. వారి విమర్శలో నీ కవితలో గల గుణములు చెప్పబడలేదు. మనస్సులోని భావసీమను స్పృశించు లక్షణము కలిగియుండుట ఈ కవితలోని ప్రధానగుణము.

ఈ గుణదోషములు ఈ కాలపు కవితాసామాన్యములే కాని యే యొక కవివో కావు. వారిలో కొందరిలో నీ దోషముల తక్కువసంఖ్య యుండవచ్చును. కొందరిలో నీ దోషములు లేక వేరుదోషము లుండవచ్చును. ఈ చెప్పబడిన లక్షణములు సర్వసామాన్యమైన లక్షణ ములను వివేచించుటవలన నని తెలియవలయును.

ఈ రెండు ఉద్యమములలోని దోషములు గుణములు చెప్పబడినవి. ఇవి యింతగా చెప్పుటకు కారణము వీని ప్రభావము తరువాతితరము కవులమీద నుండుట. ఈ వారసత్వము మీదనే వారు తమ కవితాస్వరూపమును తీర్చియున్నారు.

ఈ దశాబ్దపు తెలుగుకవిత యనగా 1950 తరువాత తెలుగుభాషలో నీ పదియేండ్లుగా సాగిన కవిత యని తాత్పర్యము.

ఇట్లు చెప్పుటకు కేవల మొక కాలపరిధియేనా కారణము? అని ప్రశ్న. ఇట యేదో పది సంవత్సరములను గూర్చి చెప్పవలయును గనుక చెప్పబడినదని భావింపరాదు. ఈ పది సంవత్సరములనుండి సాగుచున్న కవితలో అతఃపూర్వముకన్న విలక్షణమైన యొకానొక వివేకశీలమైన భావనామార్గము కానవచ్చుచున్నది. ఒక సంప్రదాయమునందలి పాదుకొల్పు నభినివేశము కానవచ్చుచున్నది. ఈ శబ్దరచన కేవలము పూర్వపుతరములవారికన్న విలక్షణ మైనది. విశాలమైనది. కాని వీరి వ్యుత్పత్తిని గూర్చి వారికన్న సంపన్నమైనదని చెప్పు వీలు కానవచ్చుటలేదు.

1950 సంవత్సరమునకు సమీపమున నిటునటు రాజకీయముగా కొన్ని సంఘటనలు జరిగినవి. వాని ప్రసక్తి తెచ్చినచో నది యొక చరిత్ర వ్యాసమగును. కాని వానియొక్క ప్రభావము కావ్యరంగమునందుండనే యున్నది. స్వాతంత్ర్యము వచ్చుట, తెలంగాణములోని యుద్యమము, హైద్రాబాదులో ప్రజా ప్రభుత్వము, ఆంధ్రరాష్ట్రోద్యోగన, రాష్ట్రపునర్విభజనము ఇట్లు చెప్పుకొనవలయును. ఇవి పేర్కొనదగిన ముఖ్యసంఘటనలు.

తెలంగాణములో కమ్యూనిష్టుల ఉద్యమమునాపివేయుటతో ప్రజాప్రభుత్వము నెలకొనుటతో అభ్యుదయ కవితా లక్షణమైన బాహ్యప్రేరకమైన యుద్యమము పూర్తియైనది. ఆ మిగిలిన కొంచెము ఆవేశము ఆంధ్రరాష్ట్రపునర్విభజనముతో పూర్తియైనది. శ్రీ దాశరథి వ్రాసిన రచనలు తెలంగాణ విముక్తి కోరినవి యభ్యుదయ కవిత్వమునకు తుదివియైనవి. అట్లే ఆయన వ్రాసిన మహాంధ్రోదయము మొదలైన రచనలు క్రొత్త కవితా మార్గమునకు కారణములైనవి. ఆయన ఈ తరము కవులలో మొదటివాడు - అభ్యుదయ కవులలో చివరివాడు.

దాశరథి గొంతు విలక్షణముగా గోచరించుటకు కారణము ఆయన తనలో సంప్రదాయికమైన కవితా లక్షణములను జీర్ణించుకొని రాయప్రోలు విశ్వనాథుల ప్రవర్తింపజేసిన దేశభక్తి, మొదలైన రచనల ప్రాబల్యముతో, అభ్యుదయ కవుల ఆవేశముతో రచన సాగించుటయే. ఈయన ముఖ్యుడుగా 1950 లో సాధన సమితివారి 'ప్రత్యూష' అన్న కవితా సంకలనము ప్రచురితమైనది. అది ఒక మైలురాయి.

దాశరథిని గూర్చి చెప్పిన లక్షణము సర్వులైన నేటి తెలుగు కవులకు వర్తింపదు. కాదు కాని ఆయన అతఃపూర్వమున్న మార్గమును కాదని క్రొత్త మార్గము నెట్లు త్రొక్కెనో చెప్పబడినది.

ఈ లక్షణముగా వచ్చిన క్రొత్తదనము ఈ పది సంవత్సరములదేనా యన్నచో నది యింక కొంతకాలము ప్రవర్తించునని చెప్పవలయును. ఈ తరము కవుల రచనలన్నియు ప్రయోగదశలోనే యున్నవి కాని ఫలసిద్ధిపొందినవని చెప్పలేము అందుచేత మరియొక దశాబ్దమైన సాగుననవలయును.

ఈ దశాబ్దములోని కవుల కొక పేరు పెట్టబడలేదు. ఇంతకు పూర్వము భావకవులని, అభ్యుదయ కవులని యన్నట్లు. దీనికి కారణము దీని కొక స్వరూపు మేర్పడలేదని చెప్పవలయును. దానియొక్క మంచిచెడ్డల నటుంచి వీరంద రొక తరమునకు చెందినవారన్న యూహ కూడ చాల మంది విమర్శకులకు లేదు.


వారి కిది యంతయు వయోమయము. కొందరిని భావకవులని కొందరి నభ్యుదయ కవులని, కొందరిని సంప్రదాయ మార్గములో వ్రాయువారని వా రనుకొనుచున్నారు. ఇది విచారణ దక్షులచేత చేయబడినది కాదు. ఈ కాలమున భావకవులు అభ్యుదయ కవులు లేరా యన్నచో లేరు. ఆనాటి కవుల లక్షణములలోని యేకదేశమును చూచి వారి కా గుర్తువేయుట ప్రాజ్ఞ లక్షణముకాదు. వారికన్న వీరియందు చూడదగిన వైలక్షణ్యమున్నది. స్థూలముగా చూచి నప్పుడు వారు భావకవులవలెనో అభ్యుదయకవులవలెనో భాసింపవచ్చును.

మన దేశములో నీ ముద్రవేయు పద్ధతి సమ్యగ్ దృష్టిలేని విమర్శకులచేత సమన్వయము చేసుకొనలేని భావుకులచేత చేయబడుచున్నది. ఏ ఛందోమార్గము చూచియో, ఏ కావ్యవస్తువును చూచియో, ఏ యొక యుపమానమును చూచియో ఆ యేకదేశమును ఏ సంప్రదాయమార్గమనియో భావకవితామార్గమనియో, అభ్యుదయకవితామార్గమనియో ముద్ర వేయుచున్నారు. ఇది నష్టముకలిగించు పద్ధతి.

కొందరి రచనలకు ఆనాటి లక్షణములే సంపూర్ణముగా అట్లే యున్నవని చూపవచ్చును. లోకమునందల్పకవులు సర్వకాలములందున సర్వదేశములందుందురు. వారి రచనలు అనుకృతులు, ప్రతిబింబములు. వానిని గూర్చి విమర్శకు లాలోచించవలసినది లేదు.

అట్టివారు నేడును వేమనవలె వ్రాయుదురు అచ్చుపోసినట్లు. వారు తుమ్మెద పదములు వ్రాయుదురు వేలకొలది. వైలక్షణ్యములేని వీరిని చూచి కాలమును గూర్చియే నిర్ణయము చేయకుండ నుండరాదు.

ఈ తరము కవులలో వైలక్షణ్యమునకు కావ్యములతో అపృథక్సిద్ధికల భావుకుదే ప్రమాణము.



కవిత :

# దైన్యమాహేశ్వరము

— శ్రీ ముకిరాల రామారెడ్డి

దండి కుబేరుడే యనుము దగ్గఱ నుండిన నేమి? మిన్నుకే
ర్లుండిన నేమి? అష్టదళ లుండిన నేమి? సుధాకరప్రఫల్
పండిన నేమి? వెండిమలపై కొలువుండియు లాభ మేమి? నీ
నుండి రవంత పాపమును నోచినవానిని గానరా హరా!

గొడ్డునో గోదనో గొట్టింతువందునా,
వలపల దప్ప దాపలికి లేదు
కాసు వీసము లీయగలవందునా, రొష్క
గిరులు నీ యబ్బ జాగిరులు గావు
ముళ్ళె మూటల నిచ్చి మురిపింతువందునా,
అస్థులు దప్ప యే యాస్తిలేదు
బట్ట బాతలనైన గట్టింతువందునా,
మూరెడు గోచి నీ మొలకు లేదు
కూడు గానక ఉమ్మెత్తకూర దినెడి
నీకు గుణముండునా! గొంతు నిండ విషము
ఇంత చిరదైన్యజాతకు నేమి జూచి
నమ్మిరోగద గంజాయిదమ్ముగాండ్లు.

తామసవృత్తి మానకయె తాపస వేషముతో జగద్గురు
స్వామి నటంచు స్వార్థమును చాటెడివానికి సిగ్గుచేటుగా
దామటి! అష్టమన్మథుడవై మునిపల్లెకు నేగితంట నీ
దేమి మతల్లబుల్ గలుగు దేవరహాస్యము చెప్పుకొమ్మురా!

పాల దరి విషము దాగిన
బోలాశంకరుడ! నిన్ను బొగడెడివాడే
బేల, మా సర్వమంగళ
యే లేకుండినను తిరుగవే కను జోతుల్.

పలిచి పిల్లనీయ అలుకకు బోవుట
లోకనీతి గాదె? కాక నీకు
ఒంటి లింగమునకు ఊరేమి ? పల్లేమి ?
ఇల్లు యిడుపులేమి ? వల్లకాడు.

తొడుగుల్ తోళ్ళయిపోయె దుందు రెటు సైతోయీ! జటాభ్రాలలో
పిడుగుల్ పిల్లలబెట్టె, తాలుములు దప్పెన్, మేనయో బూదిబ్రుం
గుడు వోనాయెను, రాజశేఖరుడవై కొండంతవానింటి య
ల్లుడవై, వృత్తికి బిరముష్టివయినన్ లోకమ్ము బొమ్మెత్తదా?

గొంతున గండముస్, నొసట గ్రుడ్డిడలంతట బొల్లిమచ్చలున్,
గంతలు బొంతలున్, ముతుకగడ్డము, డక్కియు, పున్కకంచమున్,
ఎంత బికారిగాడవరెరే! మునుముందుగ ఒక్కమాట నే
నంత యెఱుంగ! మా త్రిపురసుందరి నిచ్చెడినాడు బూచిగా!

పాణిగ్రహణవేళ పడగత్రాచుల బుస్స
మొగముగొట్టిన యెంత మొగ్గవచ్చు?
నొసట బొట్టిడబోయి కిసలయాంగుళి చుట్టు
మనిస లోలో నెంత మణగవచ్చు?
వెనికి భూతగణాల వికటాట్టహాసాలు,
జడలు తాగని యెంత హడలవచ్చు?
యుగయుగాల్వేగుచు సిగపట్ల సవతితో
పోరు కెంతగ నలిబొందవచ్చు?
"వయసు చిన్న — మనసు మెత్త — వలపు క్రొత్త
అగ్నిసాక్షిగ పెండ్లాడి ఆలినయ్యొ
సగముజేసితి విదియేటి మగతనంబు?
అసమదృష్టికి మర్యాద పాసగు నెట్లు?

నీ వయి రాగబంధమును నిల్పె, అమాయిక కొండచాటు కొ
మ్మె పెరిగెం గదా! అకట ఆ సతి యాసలు గంగపాలు గా

వా ! పడిముద్ద కాసపడి వాడల వాడల [illegible]నూపుచుక్
కాపుర మొల్లనట్లు తిరుగాడుదు పాముల గా[illegible]డీవవై.

ఒప్పులకుప్ప పుష్పశరు [illegible]ర్వక ఉగ్రుడ[illegible]చు కంటిలో
నిప్పులు వోసుకొంటివట ! నీ[illegible]క [illegible]మా ? [illegible]ముల్
చిప్పిలు జీవితంపు రుచి చేదులు నా[illegible]డెవా [illegible]నా ?
చిప్ప ఫకీరు వాని కిల (శ్రీ) సుతుతో [illegible] నచ్చునా ?

నిరతము పండి రాలగల నీ[illegible]లయున్న [illegible]ట్టు[illegible]నై
అరణము దెచ్చుకొమ్మొకటి [illegible]న్నది కా[illegible]తోడు, [illegible]
వరకను గట్టవచ్చు ; తినవచ్చు, క్షుధార్తుల ద[illegible]వచ్చు ; [illegible]
తిరిపెపు తిండితో తనివినీరదురా జయు[illegible]టు జ[illegible]సురా!

కంటికి [illegible]ప్పవాలుచక కాముకయున్న కొం[illegible]టి వా
ల్గంటి దొరా [illegible]రా[illegible] ! నిను కాముక [illegible]నె [illegible]
ల్లింటముపోవ ఇష్టమున లేనటు దోచును, [illegible]నవమానె [illegible]
యింటికి రా[illegible], సేవలక[illegible] [illegible] ముం[illegible] [illegible]గా.



ఏకాంకిక :

# నాగరికులు

— శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

## పాత్రలు

భికారీరావు - రాజు - రమణారావు - సుబ్బరామయ్య - అశ్వత్థామ
డాక్టర్ రామస్వామి - జోసెఫ్

ఇంకా బాల్యావస్థకూడా దాటిపోని ఓ కాలేజీ స్టాఫ్ రూం. ఆ గది అంత విశాలమైనది కాదు, అలా అని ఇరుకైనదీ కాదు. క్రమపద్ధతిలో లేకుండా అటూయిటూ గజిబిజిగా వున్న నాలుగైదు కుర్చీలూ, రెండుమూడు టేబిల్సూ పోను, మనుషుల రాకపోకలకు మాత్రం సుమారైన స్థలముంది. గదిలో ఎక్కడ పడితే అక్కడ చాక్‌పీసు ముక్కలూ, సిగరెట్టు పీకలూ కన్పిస్తున్నాయి. కుడి వైపునా, ఎడమవైపునా వున్న రెండు ద్వారాలకూ 'కర్టెన్స్' వున్నాయి కానీ, అవి బాగా మాసిపోయి వాటి సహజ లావణ్యాన్ని కోల్పోయాయి. ఆ గదిలో చెరోవైపునా వున్న రెండు కిటికీలూ, బాగా తెఱవబడి వున్నందువల్ల, దూరంగా వున్న సరివితోటలూ, ప్రశాంతమైన ఆకాశమూ కన్పిస్తున్నాయి.

అప్పటికి పదకొండు గంటలు దాటింది. తెఱ తొలగేసరికి ట్యూటరు భికారీరావు, కిటికీకి దగ్గరగా కుర్చీ లాక్కుని, ఎదురుగ్గా టేబిలుమీద వున్న కాంపోజిషన్ పుస్తకాలదొంతరలమీద కాళ్ళు పడేసి, సిగరెట్టు పీలుస్తూ, పెన్సిలు నముల్తూ, దూరంగా ఆకాశంలోకి చూస్తున్నాడు. అతనికి కొద్దిదూరంలో, ఎడమ వైపున వున్న కిటికీకి దగ్గరగా కుర్చీ లాక్కుని, ఇంకో కుర్చీమీద కాళ్ళుపడేసి, ఓడిటెక్టివ్ నవల చదువుకుంటున్నాడు లెక్చరర్ సుబ్బరామయ్య. ప్రక్క గదిలో నుంచి శాస్త్రి బిగ్గరగా తారాశశాంకంలోనుంచి పద్యాలు చదవడం వినిపిస్తోంది.

సుబ్బ : (పుస్తకాన్ని అవతల పడేస్తూ విసుగ్గా) అబ్బబ్బ ! మొదలు పెట్టాడూ మళ్ళీ ? విసుగూ విరామమూ కూడా లేనట్టుంది ఆ పద్యాలు పాడటానికి ?! ప్రక్కవాళ్ళకు డిస్టర్బెన్స్ అనికూడా గమనించండే—అదేం తత్వ మంట ?....భికారీరావ్ ! నీకు పుణ్యముంటుంది. వెళ్ళి, కాస్త ఆ తలుపులు వేసిరా బాబూ. జంతువు లేమీ లోపలకు రాకుండా !

భికారీ : (వ్యంగ్యంగా) మనం వున్నాంగా చాలదూ ?

సుబ్బ : (కోపంగా) అంటే ?

బికారీ : అ౯ః ఏమీలేదు. ఎవరూ లోపలకు రాకుండా మన మిక్కడ కాపలా కాస్తూనే వున్నాంకదా అని.

సుబ్బ : పాపం ! చాలా శ్రమపడ్డావులే సమర్థించుకోడానికి. మంచినీళ్ళుకావాలా ? నాకు తెలుసునయ్యా తెలుసు. మీరంతా ఒక గూటి పక్షులు. అతగాడి పద్యాలంటేసరి పడిచస్తారు.

బికారీ : అవునవును. మీరు డిటెక్టివ్ నవలలంటే పడి చస్తున్నట్టు.

సుబ్బ : అతగాడి పాటలకన్నా బాగానే వుంటాయ్ ఈ నావెల్సు.

బికారీ : నిజం ! నిజం ! తావలచింది రంభ. ఇంతకూ ఏమిటో ఆ నవల ?

సుబ్బ : 'చీర విడిచిన వీరవనిత.'

బికారీ : పాపం ! ఆ వీరవనిత చీర విడిచేస్తున్న శృంగారఘట్టంలో రస భంగ మయినట్లుంది....ప్చ్ !....ప్చ్ !.... హృదయపూర్వకమైన సానుభూతి చూపిస్తున్నాను.

సుబ్బ : (వ్యంగ్యంగా) థ్యాంక్స్ !

[కొంచెం ఆత్రుతగా, ఉద్వేగపడుతున్నట్లుగా, అశ్వత్థాను ఎడమవైపు గుండా ప్రవేశిస్తాడు. పోవతీ, లాల్చీ తొడుక్కొన్నాడు. ఎర్రటి మనిషి. తరుచుగా ముక్కుతో మాట్లాడ్డం అలవాటు మాట్లాడుతున్నప్పుడల్లా నాటక ఫక్కీలో చేతులూ, కాళ్ళూ కదిలిస్తుంటాడు.]

అశ్వ : మనమంతా విచారించవలసిన సమయమిది. ఈ రోజు నిజంగా మనం లేచిన వేళా విశేషం ఏమీ బాగాలేదు. నా పదహారేళ్ళ సర్వీసులోనూ ఇది చాలా దుర్దినం. (కూచుంటూ) ఏవంటారు సుబ్బరామయ్యగారూ ?

సుబ్బ : ఏవనమంటారు ?

అశ్వ : (సీరియస్‌గా) ఇది పరిహాసాలకు సమయంకాదు జరుగుతున్న అన్యాయాన్ని మనమంతా కలిసి, ఎదుర్కోవాలి. ఈ గండం గడిచి బయట పడాలి.

బికారీ : అసలు, సంగతీ సందర్భం వివరించారేకాదు ?

అశ్వ : ఇందులో పెద్దగా వివరించవలసిందేమీలేదు. ప్రతినెలా మనబోటి త్రిశంకు స్వర్గవాసులకు జరుగుతున్న అన్యాయానికి ఎన్నడో వోనాడు భరతవాక్యం పాడాలి తప్పదు....ఇవ్వాళ ఫస్టు తారీఖు అన్నసంగతి మీకు జ్ఞాపకం లేదూ ?

బికారీ : ఎందుకు జ్ఞాపకం లేదూ ? నాబోటి ట్యూటర్లకందరకూ_డా ఇదేకదూ పర్వదినం ? మీకేం మహారాజులు! నెల తిరిగేసరికి రెండువందల రూపాయలు భార్యల కందిస్తున్నారు.

అశ్వ : అందించినట్టే వుంది. ఇవ్వాళ జీతంలో పది రూపాయలు 'కోత'. ఇంట్లో ఎందుకని అడిగితే ఏమని సమాధానం చెప్పడం ?

సుబ్బ : బాకీ వున్నాను. తీర్చేశాననండి.

అశ్వ : బాకీ ఎందుకని అడిగితే ?

బికారీ : ఏమిటండీ అలా అంటారు ?

అశ్వ : నీకేం నాయనా! క్రొత్తగా పెళ్ళయినవాడివి. సుబ్బా, మీ ఆవిడా తప్ప మరెవరూ ఇంట్లో లేనట్టుంది. నాసంగతి ఎవరితో చెప్పుకోను ? ఆర్చే వారా ? తీర్చేవారా ? పెద్దపిల్ల అప్పుడే పెళ్ళీడుకొస్తున్నది. రెండోవాడు స్కూ_లుఫైనలు చదువుతున్నాడు. వాడికి జీతాలూ, గుడ్డలూ, పుస్తకాలకూ, చిరుతిండికీ డబ్బులూ....ఏవిటో మహాసముద్రం!....సరిగా లెక్క_వేసు కుంటే చిన్నదాని హోమియో మందులకు చాలదు! నాకొచ్చేజీతం.

బికారీ : నిజమేనండి మా మిసెస్‌కూడా అలాగే అంటుంటుంది. నే తాగే చార్మి నార్ సిగరెట్లకు సరిపోదట నేతెచ్చే డబ్బు.

సుబ్బ : మా యింట్లోనూ అంతేనండి. చూస్తూ, చూస్తూ తాను చేజేతులా ఒక్క అర్ధరూపాయి యివ్వదండి నేను డిటెక్టివ్ పుస్తకాలు కొనుక్కో_డానికి.

అశ్వ : ప్రతినెల జీతంలోనూ, ఇలా కొంత 'కట్' గాకుండా వుంటే మన కోర్కె_లు కొంతవరకైనా తీరేవి.

సుబ్బ : ఈ నెలలోనైనా పూర్తి జీతం తీసుకుంటాననుకున్నాను. డిటెక్టివ్ యుగంధర్ పరిశోధనల నన్నింటినీ, ఒక్క_సారిగా కొనుక్కో_వాలని ఎంత కాలంనుంచో ముచ్చట పడుతున్నాను.

బికారీ : మా శ్రీమతి, ఈ నెలలోనైనా, మర్చిపోకుండా 'మొఖమల్ శాండిల్స్' పట్టుకురమ్మంది.

అశ్వ : మీకేం ? ఈ చిన్నచిన్నకోర్కె_లు, ఈనెలలో కాకపోతే, వచ్చేనెలలో నెరవేరుతాయి. ఎన్నివదులు కూడబెడితే పెళ్ళీడు కొచ్చిన మాపెద్దదానికి నెక్లెస్ చేయించగలను ?

కారీ : అసలీ "కోత"కు కారణం చెప్పనేలేదు ?

అశ్వ : (మెల్లగా, రహస్యం చెబుతున్నట్టుగా) తెలుసా మన ప్రిన్సిపాలుగారి సంగతి? ఎవరో ఓ అనాథ స్త్రీ వారి సహాయాన్నర్థిస్తూ వారి దగ్గరకు వచ్చిందట. దయార్ద్ర హృదయులుకదూ వారూ? తామో ఏదివేస్తూ, స్టాఫ్ మెంబర్ల నందర్నీకూడా తలా పదీ వేయమని ఓ సర్క్యులర్ పంపించారు !!

సుబ్బ : ఇదెక్కడి అన్యాయం? గాసిదా, గుణమూ ఒకే పంచెంలో వాల్గొంటున్నాయి!

[ రాజు ప్రవేశం. మనిషి చామనచాయగా, ఇన్‌షర్టులో వుంటాడు. పళ్ళు కొద్దిగా ఎత్తు. కత్తిరించని నూనూగు మీసాలు. నలగని ఇస్త్రీగుడ్డలు. కోలమొహం చూడగానే గర్విష్ఠి అని అనుకోడానికి ఆస్కారముంది. ]

అశ్వ : అరుగో! సమయయానికి రాజుగారుకూడా రానేవచ్చారు. వారి అభిప్రాయాన్ని గూడా కనుక్కుందాం.

రాజు : (వస్తూనే, వింతగా) ఇవాల్టిపేపరు చూశారా?

సుబ్బ : చూడలేదు. ఏమిటి విశేషాలు?

రాజు : నిజంగా "టేలంట్"ను గౌరవించడం ఒక్క బ్రిటీషువాళ్ళకే చెల్లిపోయింది. సుబ్బారావు నెరుగుదురా? ఓహ్! వండర్‌ఫుల్ బ్యాటింగ్!! అతన్ని తమ టెస్టులోకి తీసుకున్నారు. వాళ్ళకండీ జాతిమత కులభేదాలు?

బికారీ : నిజమే! అనవసరం.

రాజు : సౌత్ ఆఫ్రికాను చూడండి, నాగరికత ప్రపంచానికే సిగ్గుచేటు. వెధవది! కామన్‌వెల్త్ గేమ్సుకు జాతిభేదాన్ని చూపించి, అందర్నీ తెల్లవాళ్ళనే పంపించింది. ఏమిటో అనుకుంటాం. "ప్రపంచం అంతా డెమోక్రటిక్‌గా తయారవుతోంది, సివిలైజ్‌డ్‌గా మారిపోతున్నది" అని. కానీ నిజంగా ఇది "సిఫిలైజ్‌డ్" అవుతున్నది. నిజాయితీకి స్థానంలేదు.

బికారీ : కానీ ఏదన్నా సాధించదల్చుకున్నప్పుడు, ముక్కుకు సూటిగాపోతే ముళ్ళదొంకలే ఎదురొచ్చేది.

రాజు : అలా అని మనం చేయవలసిన పనినుంచి మనం తప్పుకుంటామా? మన ధర్మమేమిటో మనం తెలుసుకోవాలి. దానికి తగ్గట్టుగా ప్రవర్తించాలి.

బికారీ : కానీ అది అన్నివేళలా సాధ్యంకాదు.

రాజు : మనం అసమర్థులమయితే. ఇప్పుడే ఈ విషయంమీదనే ప్రిన్సిపాలుగారితో పోట్లాడికూడా వస్తున్నాను.

బికారీ :
అశ్వ : } ఎందుకూ ?
సుబ్బ :

రాజు : "పిల్లలంతా ఎంతో ఆసక్తిగా వున్నారు. బ్యాట్లు ఏలాగూ వుండనే వున్నాయికదా. క్రికెట్‌మ్యాట్ కూడా కొనండీ" అన్నాను. "ఆఁ! ఎందుకూ ? ఏక్లబ్బునడిగినా సరిపోదా ?" అన్నారు. నాకు నిజంగా తల కొట్టేసినట్లనిపించింది. అభిమానం చచ్చిపోయిందనుకున్నాను. "అదేమిటండీ! డెభై రూపాయలు పెడితే వోమోస్తరుది వస్తుందికదా ?" అన్నాను. "నీకు తెలీదులేవోయ్! కమిటీకాలేజి రహస్యాలు!" అన్నారు. నాకు తెలీదట! నేనేం చిన్నపిల్లవాడినా ? పాలుతాగుతున్నానా ? "ఫిజికల్ డైరెక్టరు ఎటూ లేడుకదా, పోనీలే, పిల్లలకన్నా సేవ చేసినవాడినవుతాను" అని లెక్చరింగ్ పర్క్కుతోడు ఈ చాకిరీ చచ్చిచెడీ చేస్తున్నానుగానీ, నాకేమీ పనిపాటా లేకనా ? మీరు చెప్పండి.

అశ్వ : అబ్బెబ్బే! మీకు పనిలేదని ఎవరంటారు ?

రాజు : నా మాటకు పూచికపుల్లంత గౌరవం యివ్వలేదు. నేను, వుండీ లేనట్లే ప్రవర్తిస్తున్నాడు. చేసుకోనీ, ఆయన్నే చేసుకోనీండి ఈ పనంతా. తెలుస్తుంది రేప్రొద్దుటికి రాడూ మళ్ళీ నా దగ్గరకి 'బాబ్బాబు, నువ్వే కావాలి' అంటూ.

బికారీ : ఎందుకురాడూ ?

సుబ్బ : అవునవును. కృష్ణుడికి అర్జునుడిలాంటివారు మీరు.

అశ్వ : ఎందుకూ ? కబుర్లు చెప్పుకోడానికే. క్రియలోకి వచ్చేసరికి అదేంలేదు.

రాజు : (ఏవిటీ అన్నట్టు అతనివేపు చూస్తాడు.)

అశ్వ : రాజుగారికి కోపం వచ్చినాసరే, ఎరమెచ్చుకపు మాటలు నేను మాట్లాడలేను. నా మనసులో ఏమున్నదో అంతా మొహంముందే అనేస్తాను. అందరూ అనుకుంటున్నట్టుగా, రాజుగారు కాదు, ప్రిన్సిపాలుగారికి సన్నిహితుడైన వ్యక్తి.

బికారీ : మరి యెవరు ?

అశ్వ : రమణ్రావ్!

రాజు : రమణరావ్ ?!

బికారీ : మీరు హాస్యాలాడుతున్నారు. రాజుగారిపంగతి మీకింకా తెలియవట్లుంది. వారు తల్చుకుంటే చేయలేని పనిఅంటూ ఏదీఉండదు. ప్రిన్సిపాలుగారు, రాజుగారెంతచెబితే అంత.

అశ్వ : నా మాటలను పరీక్ష చేద్దామనుకుంటున్నారు మీరు. అవునా ? సరే. నేనూ సిద్ధంగానే వున్నాను. ఇది వినండి. ఈ రోజు సాయంకాలం మనం జీతం తీసుకునే సమయంలో మనం, ఇందాకట్నించీ భయపడుతున్నట్లుగా, పది రూపాయల మినహాయింపు గనక జరక్కుండా వున్నట్లైతే, నేను, మీ అందరిముందూ, ఇప్పుడు రాజుగారి నన్నమాటలు ఉపసంహరించుకుని,

రాజు : అంతదాకా ఎందుకులెండి ?

అశ్వ : కాదు, మాటంటే మాటే. ఈ అశ్వత్థామ ఇంతవరకు మాట అన్నతర్వాత వెనక్కు తిరిగి యెరుగడు. ఊఁ!....మీ అందరిముందూ, నేను రాజుగారికి క్షమాపణ చెప్పుకుని, టీపార్టీ చేయిస్తాను.

సుబ్బ : రాజుగారూ ! ఎందుకు వచ్చిందో, పందెం రానేవచ్చింది. మీరు కాదన కూడదు

రాజు : మీరు నామీద చాలా పెద్దభారం పెడుతున్నారు.

బికారీ : రాజుగారు తల్చుకుంటే దెబ్బలకొక్కదవా అని, మీరు అనుకోవాలేగాని, ఇదెంతపని ?

ఆశ్వ : మనం చెమటోడ్చి సంపాయించినడబ్బు, ఇలా ప్రతినెలా దానాలకనీ, ధర్మాలకనీ, మన కిష్టంలేకపోయినా, మనచేత రాకమ్మలకూ, పిచికమ్మలకూ ఖర్చుపెట్టించడం నాకు చాలా బాధగావుంది. పైకి చెప్పరుగాని, రాజుగారు కూడా బాధపడుతూనే వుండి వుంటారు.

సుబ్బ : అశ్వత్థామగారూ ! మీరిక చెప్పనక్కరలేదు. రాజుగారు వొప్పుకున్నారు.

రాజు : అయితే, ఒక్క షరతుమీద.

అశ్వ :<br>బికారీ : } ఏమిటది ?

రాజు : ఎన్నాళ్ళనుంచో 'స్టాఫ్ రిక్రియేషన్‌క్లబ్' కావాలని మనం గొడవచేస్తున్నాం ప్రతిసారీ ప్రిన్సిపాలుగారే అడ్డు చెప్పడమో. లేకపోతే మీలోనే సంఘీభావంలేక, వారు "ఏమయ్యా ? మీకేదో క్లబ్‌వాలట ? నిజమేనా ?" అని అడిగేసరికి "అబ్బే ! మాకెందుకు క్లబ్బు ?" అని అంటూ వుండడమో జరుగుతోంది.

అశ్వ : నేననలేదు.

బికారీ : నేనుమాత్రం అన్నానా ?

సుబ్బ : నేనూ అనలేదు.

రాజు : అబ్బే! మీరన్నారని కాదు. మనలోనే కొన్ని చీడపురుగు లున్నాయి. అవే, సంఘంలోని కట్టుబాటును తొలిచేస్తున్నాయి. ఈసారి మీరుగనుక వాటి ఆటను కట్టిస్తే, నేనూ, నాకు సాధ్యమైనంతవరకూ మీకు మేలు చేయడానికి ప్రయత్నిస్తాను.

అశ్వ : నామటుకు నాకేం అభ్యంతరం లేదు.

బికారీ : నేనూ చెబుతాను కానీ, నామాట ఎవరు వింటారూ, అని.

రాజు : ఏమంటీ సుబ్బరామయ్యగారూ! ఇహ మీరే మిగిలారు ?

సుబ్బ : ప్రయత్నిస్తాను.

రాజు : ప్రయత్నించడం కాదు. నలుగురితోనూ చెబుతాననండి. మీరంటే కొంత మందికి గురివుంది

సుబ్బ : 'నలుగురితో' చెపుతాన్లెండి.

రాజు : సరే, నా కిప్పుడు క్లాసుంది. క్లాసుకాగానే అటు ప్రిన్సిపాలుగారి దగ్గరకు వెళ్ళి, ఈ విషయం మాట్లాడతాను. నేనొచ్చే లోపున మాత్రం మన 'ఫ్రెండ్స్'ని హెచ్చరించి చూడండి. వారేమంటారో! (వెళ్ళిపోతాడు)

అశ్వ : (వెళ్ళడం, పరకాయించి చూసి) హెచ్చరించి చూడాలట! హెచ్చరించడం ? ఈయన నొక మహారాజు. మనమంతా శిష్యపరమాణువులం. (అందరూ నవ్వుతారు)

సుబ్బ : భలేగా బుట్టలో వేశారు!

అశ్వ : ఒక్క దెబ్బతో రెండు పక్షులు. మనం వేసిన పాచిక పారిందా, ఇటు పదిరూపాయల మినహాయింపు తప్పుతుంది. లేదూ, పడగవిప్పిన రాజు గారు కళ్ళు తేలేస్తాడు.

బికారీ : శల్యుడులాంటివారు మీరు ?

అశ్వ : శల్యసారథ్యం తప్పంటావా బికారీరావ్ ? విషాన్ని విషంతోనే హరించాలి. ఈ రాజుగారి ప్రాబల్యం క్రింద, ఈయన నీడలో మనం ఎన్నాళ్ళు బ్రతకడం ? మనకూ అభిమానం వుంది. మనలోను శక్తిసామర్థ్యాలున్నాయి. తెలివితేటలకు తగిన పారితోషికం లభించాలి, అప్పుడే అందరకూ తృప్తి. (దూరంగా గంట వినబడుతుంది) ఆఁ! అదుగో! గంటకూడా కొట్టారు. నాకూ క్లాసుంది వస్తాను. నేచెప్పిన విషయాన్ని గురించి మీరుకూడా ఆలోచించండి. దేముడిపెళ్ళి అందరికీ కావలసిందే!

(వెళ్ళిపోతాడు) (ఒక్కక్షణం నిశ్శబ్దం. సుబ్బరామయ్య ఓ సిగరెట్టు వెల్గించుకొని, వక్కపొడి వేసుకుంటూ బికారీరావును చూసి)

సుబ్బ : వక్కపొడి కావాలా ?

బికారీ : ఉంటే సిగరెట్టీయండి.

సుబ్బ : (ఇస్తూ) మీ 'బ్రాండు' వేరుగా ?

బికారీ : ఆపద సమయాల్లో మాకా అభ్యంతరాల్లేవు.

సుబ్బ : ఇప్పుడే ఆపద వచ్చిందో ?

బికారీ : స్వాతంత్ర్యం లేనివాళ్ళలాగా, ఆలోచనా హీనుల్లాగా, కీలుబొమ్మల్లాగా, మనం అతగా డాడించినట్లల్లా ఆడుతున్నాం. అది చాలదూ ?

సుబ్బ : ఏవిటేవిటీ : కొంచెం విడమర్చి చెప్పు। కొంపతీసి, నువ్వో ఏదన్నా వో 'ప్లాన్' వెయ్యబోవడం లేదుకదా ?

బికారీ : నేనేమీ ప్లానింగ్ మినిస్టర్‌ను కాదు.

సుబ్బ : మనసులో ఏదో సందేహముంచుకుని, ఎందుకు మాట్లాడుతావ్ బికారీ రావ్ ? నేనేమీ పరవాయిణ్ణి కాదు నీకు। ప్లాన్ నచ్చిందా, నేనూ నీలోనే కలుస్తాను. లేదూ, ఆ రహస్యాన్ని ఇనప్పెట్టెలో పెట్టి, దాచుకున్నట్టే భావించుకోవచ్చు నువ్వు.

బికారీ : నమ్మమంటారు మిమ్మల్ని ?

సుబ్బ : అది నీ నమ్మకంమీద ఆధారపడివుంటుంది.

బికారీ : కొండమీది గుసగుసల్లాగా, అందరికీ ఈ రహస్యం తెలిసిందే. కానీ అందరూ తెలియనట్టే నటిస్తాయి. ఎవరికి వారికి ఈ రహస్యాన్ని ఆధారం చేసుకుని, ముందుకు పోవాలనీ, పేరు సంపాయించుకోవాలనీ ఉబలాటం కానీ ఎవరికీ ధైర్యంలేదు.

సుబ్బ : ఏవిటోయ్ అది ?

బికారీ : ముందీ సంగతి చెప్పండి. మీకు పేరు ప్రఖ్యాతులు రావాలన్న కోర్కె వుందా ?

సుబ్బ : ఎవరికి వుండదు ?

బికారీ : ఇతర్ల సంగతి అనవసరం. మీసంగతి మీరు చెప్పండి.

సుబ్బ : సహజంగా ఆకోర్కె వుంటుంది.

బికారీ : సహజంగా గానీ, అసహజంగా గానీ, ఎల్లా అన్నా రానీండి. మనకు పేరు కావాలి. డబ్బుకావాలి. అధికారం కావాలి. కానీ ఈ మూడూ ఎల్లా

వస్తాయ్ ? వీటిని సంపాదించడానికి సులభమైన ఉపాయం, మొట్టమొదటగా అధికారుల మన్నన సంపాయించడం.

సుబ్బు : నువు చెప్పిందాన్ని కొంతవరకు వొప్పుకుంటాను.

బికారీ : పూర్తిగా చెప్పనీయండి. రాజుగారూ, రమణరావుగారూ, ఇద్దరూకూడా మొదట్నించీ ఆ అధికారుల మన్ననకోసమే యత్నిస్తున్నారు. సేవకా వృత్తి, ఆ స్వభావం వారి నరనరాల్లోనూ జీవించుకుని వుంది. పైకి ఇద్దరూ ఆత్మగౌరవం వున్నట్లు పెద్ద పెద్ద కబుర్లు చెబుతారు. కాని గౌరవాన్నికాదు. న్యూసతను వారు సంపాయించుకొంటున్నారు. పైకి తియ్యగా మాట్లాడుతారు. ఒక్కో సమయంలో ఒకరికొకరు "గుడ్ మార్నింగ్" చెప్పుకుంటారు. కానీ లోలోపల మాత్రం వారి హృదయాలు విషభాండాలు, నిరంతరం రగులుతున్న కుంపట్లు. ఆయిద్దరు మానవులూ. అనుకోకుండానే, అశ్వత్థామగారు వో కుంపట్లో కాస్తంత నెయ్యి పోశారు. ఇహ మనం చెయ్యవలసిందల్లా—

సుబ్బు : రెండో కుంపట్లోకూడా కాస్తంత నెయ్యి పొయ్యడం. అంతేకదూ ?

బికారీ : అక్షరాలా అంతే.

సుబ్బు : ఇందువల్ల మనకు కలిగే ప్రయోజనం ?

బికారీ : ఊహించుకోండి. ఆమాత్రం తమకు తెలియకపోదు. అదుగో ! సమయానికి రమణ్రావ్‌కూడా వస్తున్నాడు !!

(రమణ్రావు ప్రవేశం. నల్లగా, లావుగా, మొహం చిటచిట లాడిస్తూ వుంటాడు. మనిషిలో తనంతవాడు మరోవాడు వుండడనే వొకవిధమైన నమ్మకం.

రమ : (కోపంగా) వెధవలు ! వెధవలని ! నెత్తిన అర్ధణాపెట్టి వేలంవేస్తే దమ్మిడీ చెయ్యరు. వీళ్ళా నన్ను వెక్కిరించేవాళ్ళు ?

సుబ్బు : ఎవరండీ మిమ్మల్ని వెక్కిరించింది ?

రమ : (పెద్దగా) నాకు పాఠాలు చెప్పడం చేతకాదట ! నాకు. నా సబ్జక్టే తెలియదట ! నా సర్వీసంతలేదు వీళ్ళ వయసు. గుర్తొచ్చి పిల్లని వెక్కిరించిందట.

బికారీ : రమణ్రావుగార్ని తాళా తోళ మాటలనగల తాహతు వున్నవాణ్నెవడ్నీ, ఇంతవరకూ, నే చూడలేదు.

రామ : యూనివర్శిటీలో రికార్డు బ్రేక్ చేసిందెవరట ? అతగాడా ? నేనా ? వంద మందివున్న క్లాసులోనైనా సరే, నేనంటే సింహస్వప్నం. 'డిసిప్లిన్ డిస్టర్బ్ కాకూడదు' అదే నా ఆశయం.

సుబ్బ : అతనెవరో ఇంతకూ చెప్పారే కాదు ?

రమ : చెప్తాను. చెప్తాను. అతనిసంగతి పూర్తిగా చెప్తాను. (రహస్యంగా) ఇది విన్నారా ? మొన్న సాయంత్రం వంతెనదగ్గర అతన్ని పట్టుకు కొట్టబోయినారంట! నాదగ్గరయితేనా. వాళ్ళ ఆటలు సాగేవేనా ?

బికారీ : ఎందుకు సాగుతయ్ ?

రమ : వాళ్ళ నెంతదూరంలో వుంచాలో అంతదూరంలోనే వుంచుతాను. అయినా నాకు తెలీకడుగుతానూ, మాష్టర్లమీద మాష్టర్లెవరన్నా పితూరీలు చెప్పు కుంటారుటండీ ?—అదీ స్టూడెంట్సుతో !

సుబ్బ : మిమ్మీదెవరో చెప్పారు అవునా ?

రమ : చెప్తారు. చెప్తారు. వాళ్ళకు మంచిరోజులు లేకపోబట్టి. అనాగరికమైన ఇటువంటి తప్పుడు పనులన్నీ చేస్తున్నారు. కుర్రకుంకకదా అని ఇంత కాలం కళ్ళు మూసుకున్నాను ఇహ వూరుకోను. విషయం శ్రుతిమించి రాగానపడింది. తనదగ్గరకు వచ్చే, ప్రతి ప్రైవేటు స్టూడెంటుతోనూ, నన్నుగురించే చెబుతాట్ట ? ఏం ? నేనేం అపకారంచేశానూ అతగాడికి ? పైగా రాజంటే మొదట్లో ఎంత అభిమానంగా వుండేవాణ్ని !

సుబ్బ : ఒహో ! రాజాగారి సంగతా ?

రమ : రాజాగారు ? మొదట్లో క్లాసులోకి పోవడానికే భయపడేవాడు. నేను ధైర్యంచెప్పి పంపించాను.

బికారీ : ఉంటారండీ ! విశ్వాసఘాతకులు, తిన్న యింటివాసాలు లెక్కపెట్టేవారే ఎక్కడ చూసినా ఇప్పుడు.

రమ : 'నేను నీకు విరోధిని. నువ్వంటే నాకు యిష్టంలేదు' అని ప్రత్యక్షంగా చెప్పమనండి. బలాబలాలు చూచుకొంటాను.

సుబ్బ : కార్యశూరు లెప్పుడూ ఆలా అనరు. తెలియకుండా వల కప్పుతారు మనిషిమీద.

బికారీ : అటువంటివాడే రాజుకూడా !

సుబ్బ : పాపం ! రమణ్రావుగారికి తన వెనక జరుగుతున్న భాగోతం తెలియదు కదా ?

భికారీ : అయ్యయ్యో! తన గౌరవాన్ని అందరూ కలిసి ఏలా మంటగలుపు తున్నారో అతనికి ఈషణ్మాత్రమైనా తెలీదు.

రమ : నా గౌరవాన్నా ? ఎవరు మంటగలుపుతున్నది ? ఆ రాజేనా ?

భికారీ : "ప్రిన్సిపాలుగారు మా మంచివారు. ఎవరెన్ని నామీద కల్పించి చెబు తున్నా నాకేం భయంలేదు." అని పాపం! రమప్రాప్‌గారు నిద్ర పోతున్నారు.

రమ : ఏమిటి ? ఏం జరిగింది ? నాకేమీ తెలియడం లేదు. అంతా అగమ్యంగా వుంది. ప్లీజ్...ప్లీజ్...నావెనుక అందరూ నన్ను గురించి ఏమను కుంటున్నదీ, ఏం చేస్తున్నదీ తెలియజెప్పండి.

సుబ్బ : ఏమనుకుంటున్నారో నాకు తెలియదు కానీ; ఏం చేస్తున్నారో తెలుసు.

భికారీ : (ప్రశాంతంగా) ఏమనుకుంటున్నారో నేను విన్నాను.

రమ : (ఆత్రంగా) ఏమనుకుంటున్నారు ?

భికారీ : కోపం రాదుకదూ ?

రమ : ఊ...హూ...

భికారీ : "గర్విష్టి, కోపిష్టి, పరుల మేలుచూసి ఓర్వలేనివాడు, తన మేలుకోసం ఇతరులను నాశనం చేసేవాడు" అని అనుకుంటున్నారు.

రమ : (కోపం పట్టలేక) స్కౌండ్రల్స్! రోగ్స్! బ్రూట్స్ : నేను వొకరిని నాశనం చేస్తానా? నాకే మవసరం? మనిషిలోని మంచితనాన్ని, మర్యాదను, గౌరవించడం ఎలాగో నాకు తెలుసు. అందరూ మోసపోయారు నన్ను చూచి. రమప్రావు ఒక కోపిష్టిగా, గర్విష్టిగానే చూశారు కాని, అతనిలోని మంచితనాన్ని గ్రహించలేకపోయారు. పాడులోకం! (గద్గదికంగా) మంచిది! సుబ్బరామయ్యగారూ, ఇహ మీరు చెప్పండి. అందరూ నా పతనాన్ని ఏలా చూడాలనుకుంటున్నారు ?

సుబ్బ : క్షమించండి, మీలో ఓర్పులేదు. మాటలు విన్నంతనే ఇంతగా ఆవేశ పరులైతే వారివారి చేతలు చూచింతర్వాత, మిమ్ముల మీరు అసలే నిగ్ర హించుకోలేరు.

రమ : (మెల్లగా) అదీ నిజమే.

సుబ్బ : అదికాదు, నేనొకమాట చెబుతాను వినండి. ఎవరు మిమ్మల్నిగురించి ఏం మాట్లాడినా, ఏంచేసినా, మీరు వ్యర్థంగా ఆవేశపడ్డంత మాత్రాన ప్రయోజనంలేదు. ఏమంటారు ?

రమ : నిజమే !

సుబ్బ : అందుకని, ఆవేశపడకుండా, మనంకూడా నెమ్మదిగానే మన పనులను చక్కబెట్టుకుందాం. మోసాన్ని, మోసంతోనే ఎదుర్కొందాం.

రమ : అవును. ఆ పద్ధతి బాగానే వుంటుంది.

సుబ్బ : చూడండి. రాజుగారే వున్నారనుకోండి.

రమ : రాజా, దీనికి కారణం ?

సుబ్బ : అహ ! రాజంటే రాజుకాదు. ఒక యక్స్. ఆ రాజుగారే, మీరిదివరలో, ఏ ప్రపోజలునయితే ప్రతిఘటించారో, దాన్నే ప్రిన్సిపాలుగారి దగ్గరకు తీసుకువెళ్ళి కళ్ళబొల్లి మాటలు నాలుగుచెప్పి, మీమీద చాడీలు గూడా జోడించి, తనపని తాను చేసుకోదల్చినాడనుకుందాం. అది మీకు అవమానమా ? కాదా ?

బికారీ : అవమానం కాకపోవడమేమిటి ? తప్పకుండా అది రమణ్రావుగారికి తల గొట్టేసినట్లే అవుతుంది.

సుబ్బ : కాబట్టే మళ్ళీ మీరా ప్రపోజలును తప్పకుండా వ్యతిరేకించాలి. అతగాడి ఆట కట్టించాలి. మీ పరువు నిలబెట్టుకోవాలి.

రమ : అవునవును.

సుబ్బ : కాబట్టే, ఇప్పుడే మీరు ప్రిన్సిపాలుగారి దగ్గరకు వెళ్ళండి. అక్కడే కూచోండి. ఈ పీరియడ్ కాగానే రాజుకూడా అక్కడికి వస్తాట ! మీరు అక్కడే, ఎదురుగ్గా వుండగా, ఇహ మిమ్మల్నిగురించి అతనేమీ చెప్పలేడు కదా ! ఏంచేసినా పరోక్షంగా చేయాలి. మీరూ, రోగానికి తగిన మందు వేయండి. అంతే. అతగాడి ఆట కట్టుంది.

రమ : ఇప్పుడే వెళ్తాను. అతగాడు రాకముందే, నే నక్కడికి చేరుకుంటాను.

బికారీ : వెళ్ళరండి. (వెళ్ళిపోతాడు)

సుబ్బ : ఒక్కమాట ! ఇవ్వాళ సాయంత్రం మన జీతాల్లోంచి పది రూపాయలు 'కట్' చేస్తారట. అలా 'కట్' కాకుండా ప్రిన్సిపాలుగారితో చెప్తారు కదూ ?

రమ : తప్పకుండా !

బికారీ : మర్చిపోరుకదూ ?

రమ : మర్చిపోను. (విసురుగా వెళ్ళిపోతాడు.)

[అతడటు వెళ్ళగానే. ఇద్దరూ వొకరిని చూసి వొకరు తెరలు తెరలుగా నవ్వుకుంటుంటారు. వారి సంతోషానికి హద్దూ అపూ లేదు. వారిలా నవ్వుకొంటుండగానే, కుడివైపునుంచి జోసెఫ్ ప్రవేశిస్తాడు. అతను కాలేజీ ప్యూను. నల్లని, సన్నని, పొట్టి, మంచి మనిషి. హుషారైనవాడు. వయస్సు నలభై యాభై మధ్య వుంటుంది. మధ్య మధ్య ఇంగ్లీషు మాటలు మాట్లాడడం వాడికో అలవాటు.]

జో : ఎందుకుసార్ అలా ప్రళయంగా స్మైల్ చేస్తున్నారు ?

బికారీ : జోసెఫ్ ! జోస్ ! ఏయ్ జో !

సుబ్బ : గెట్ టూ కప్స్ ఆఫ్ కాఫీ.

జో : స్మైలుకి రీజన్ చెప్పనేలేదుసార్ ? సార్ తెలియక అడుగుతున్నాను. మీరు- 'ఫాదర్' అయినారా ?

బికారీ : ఏం, నీకు ప్రైజు కావాలా ?

జో : అదేమిటి సార్ అలా అంటారు ? మీకు బిడ్డ పుట్టా లేగానీ, నాకు వన్ రుపీ, వన్ రూపీ ప్రైజు యిస్తార్ సార్ మీరు.

సుబ్బ : రూపాయలకేం కొదవ ? ముందు కాఫీ పట్టుకురా పో.

జో : ఆ రూపీసే మాకు లేవు సార్ ! మాకీ లైఫే డిఫికల్టు. బర్త్‌డేనుంచి ఇప్పటిదాకా టియర్స్ రోల్ చేశానుసార్ ఈ ఎర్తుమీద.

బికారీ : అంత దాధ పడ్డావా ?

సుబ్బ : వీడిప్పుడు తన స్వవిషయం చెప్పటం మొదలెడితే, ఇప్పుడిప్పుడే వదిలి పెట్టడు. ఏయ్ జో ! ముందా కాఫీ తెచ్చిపెట్టు పో.

జో : ఎస్‌వర్డ్ సార్ ! నేనూ మైసూర్ మహారాజా సన్ ఇద్దరం వొక స్కూల్లో చదువుకున్నాం. ఇదివరలో రైట్ ఆనరబుల్ శ్రీనివాస శాస్త్రి, సర్ తేజ్ బహదూర్ సప్రూ, నాచేత ప్రతిరోజూ బూట్‌పాలిష్ చేయించుకున్నారు. మీకు అంత నమ్మకం లేకపోతే నేనూ, వాయూ ఊటీలో కలిసి దిగిన గ్రూప్‌ఫొటో వుంది. చూపిస్తాన్ సార్ ! ఒక్కసారి డగ్లస్ అండ్ డగ్లస్ కంపెనీవాళ్ళు. 'స్టార్ట్....ఇమీడియట్లీ ...యాక్ట్ ...ఫిలిమ్స్' అని వైరిచ్చారు. రా నన్నాను ! ఇది మన - మన మదర్‌లాండ్ సార్ ! ఐ లైక్ డెత్ హియర్ సార్ !!

సుబ్బ : తరువాయి భాగం వచ్చేవారం. ముందా కాఫీ తెచ్చిపెట్టు.

జో : అలాగేసార్ ! మీరు యాంగ్రీ అవుతున్నారు. (డబ్బులు తీసుకుని వెళ్ళి పోతాడు)

బికారీ : చాలా ఇంటరెస్టింగ్‌గా వున్నాయి వీడిమాటలు.

సుబ్బు : వాడి జీవితమూ అలాగే వుంది. భార్యలేదు. బిడ్డల్లేరు. చీకూ చింతా బాదరబందీ ఏమీలేవు వాడికి; వున్ననాడు హాయిగా తింటాడు. లేనినాడు ఎవరో వొకరు మన లాంటివాళ్ళ నడుగుతాడు. ఆ బ్రతుకే బావుంది మన లాంటి నాగరిక జీవితాలకన్నా.

బికారీ : ప్రిన్సిపాలు గారికూడా చాలా ఇష్టమట కదూ వీడు ?

సుబ్బు : ఇష్టమేమిటి ? ఆయనకు పెంపుడు బిడ్డ దాదాపూ వీడు. సరేకానీ, మన ప్లాన్‌లో ఎక్కడా మనం తప్పటడుగు వేయలేదు కదా ? ఇంకేమైనా చేయవలసింది వుందా ?

బికారీ : ఏమీ లేనట్లే. తెరతొలగించాం. సూత్రధారులమైనాం. ప్రేక్షకులకు పాత్రల్ని పరిచయం చేశాం. తుదీ, మొదలూలేని ఓ క్లైమాక్సు ఘట్టానికి చేరుకున్నాం.

సుబ్బు : ఇంతకూ మనం ఆడుతున్న ఈ నాటకం సుఖాంతమా ? దుఃఖాంతమా ? అని.

బికారీ : అక్కడే పొరపాటు పడుతున్నారు, సుబ్బరామయ్యగారూ మీరు ! జీవిత మనేదాన్ని నిరంతరం ప్రవహించే ఒక నదితో పోలిస్తే, ఏ ఘట్టం కూడా దుఃఖంతోనూ, సుఖంతోనో నిల్చిపోదు. ఈ జీవన ప్రవంతి ఎండి పోవడమంటూ లేదు కాబట్టి దుఃఖం తర్వాత సుఖం, సుఖం తర్వాత దుఃఖం నిరంతరం వస్తూనే వుంటాయి.

సుబ్బు : అయితే మరణమనే మహా సముద్రాన్ని చేరింతర్వాత ఈ జీవనప్రవంతి అంతం కావడం లేదా ?

బికారీ : కాదు. మరణమనేది కూడా ఈ జీవితంలో అంతర్భాగమే. ఒకవేళ కాదనుకున్నా, అక్కడ సుఖదుఃఖాల ప్రసక్తి లేనేలేదు.

జో : (కాఫీ తీసుకువస్తు) కాఫీ సార్ !

బికారీ : అక్కడ పెట్టు.

జో : మన లైఫ్ లాగే ఇదికూడా 'కూల్'గా వుండకూడదు సార్, 'హాట్'గా వుండాలి !

సుబ్బు : బావుంది ఫిలాసఫీ !

[ఇంతలో కుడివైపునుంచి డాక్టర్ రామస్వామి ప్రవేశం. మనిషి ఇన్ షర్టులో వున్నాడు. ఫ్రెంచికట్ మీసాలు. బట్టతల. ముందుపళ్ళు రెండూ కదిలి నందువల్ల, ఒక్కొక్కసారి మాట తొస్సిపోతుంటుంది. చూడగానే మనిషి అతి శాంతస్వభావి అనిపిస్తుంది కానీ బట్టతలకూ మోకాలుకూ ముడివేయగల తెలివి తేటలున్నవాడు. ప్రిన్సిపాలుగార్ని చూడగానే బికారీరావ్ సుబ్బరామయ్యా ఇద్దరూ ఒక్కసారిగా లేచినుంచుంటారు. సిగరెట్టు పీకలను, టేబిల్సుక్రిందకు తోసేయా లని వ్యర్థప్రయత్నం చేస్తారు. వాతావరణంలో తెలియరాని డిసిప్లిన్.]

బికారీ :
సుబ్బ : } గుడ్‌మార్నింగ్ సార్ !

రామ : గుడ్‌మాణింగ్ ; (మందంగా హుందాగా) ప్లీజ్ సిడౌన్. (టేబిల్సుమీది కాఫీగ్లాసులు చల్లారిపోవడంచూచి) అరె ! కాఫీ చల్లారిపోతున్నట్టుంది తీసుకోండి తీసుకోండి సుబ్బరామయ్యగారూ !

సుబ్బ : (సిగ్గుపడుతూ) పర్వాలేదులెండి.

బికారీ : (కాఫీకప్పు ప్రిన్సిపాలుగారికిస్తూ) మీరు తీసుకోండి సార్ ;

రామ ; సారీ ! ఇప్పుడే తీసుకొచ్చాను.

సుబ్బ : పర్వాలేదు. తీసుకోండిసార్ ! జో—ఇంకోకప్పు పట్టుకురాపో.

జో : యస్ సార్. (నిష్క్రమణం).

రామ : (నవ్వుతూ) ఈ మర్యాదలవలనే మనదేశం ఈగతికి వచ్చింది. మనకు తగినంతగా లేకపోయినా, పరాయివాడికి పెట్టకుండా మనం వుండలేం. ఇది అనూచానంగా వస్తున్న మన అలవాటు. ఏమంటారు సుబ్బరామయ్య గారూ ?

సుబ్బ : అవునండి.

(ఇంతలో జో కాఫీ తీసుకువచ్చాడు. ముగ్గురూ త్రాగుతుంటారు.)

రామ : ఇలా మనరక్తంలో జీర్ణించుకుపోయిన మర్యాదలు, ఆచారాలు, కుల కక్షలు, మనను అనుక్షణం బాధిస్తూనే వున్నాయి. పైగా పులిమీద పుట్ర ఏతుగా పాశ్చాత్యులనుంచి మనం దిగుమతి చేసుకున్న అలవాట్లు, మనను జలగల్లా పీక్కుతింటున్నాయి. ఉదాహరణకు ఈకాఫీనే తీసుకోండి. అసలే మనది ఉష్ణదేశం. దానికి తోడు మీబోటివారు నాలుగైదు సార్లకు తక్కువ తీసుకోరు రోజుకు కాఫీని. అవునా ? ఒక్కసారి మధ్యతరగతి ప్రజలను గురించి ఆలోచించండి. మీమీ యిళ్ళలో కాఫీకోసమని ఎంత

ఖర్చు పెడుతున్నారో లెక్క వేసుకోండి. గుండెలు జివ్వుమంటాయి. ఈకాఫీ దేనికి? గుండెబలానికా? ఆరోగ్యానికా? ఏం బికారీ రావ్— ఏమంటావ్?

బికారీ: (బెరుగ్గా) ఏమిటోనండి అలవాటయిపోయింది.

రామ: అలవాటు! ఇదొక విచిత్రమైన పదం. సిగరెట్లు తాగేవాళ్ళను చూడండి. వాళ్ళూ ఇదేమాట అంటారు. సరే! కాఫీ త్రాగేవారిసంగతి వేరే చెప్ప నక్కరలేదు కదా! గంజాయి తాగేవాళ్ళను, నల్లమందు వేసుకునేవాళ్ళను, ఎవరైనా అడగండి అందరూ ఇదేమాట ఉపయోగిస్తారు ఏవిటి దీని అర్థం? వెనుకటి విశాఖపట్నంలో నాకో స్నేహితుడుండేవాడు. ఆడవాళ్ళు కన్పిస్తే చాలు, ఫూరుకోలేక పొయ్యేవాడు. 'ఇదేమిట్రా?' అంటే అల వాటైందిరా అనేవాడు. అలావుంది నీ సమాధానం.

(సుబ్బరామయ్య, బికారీరావూ పేలవంగా నవ్వుతారు. ఇంతలో అశ్వత్థామ హడావుడిగా పరిగెత్తుకువస్తూ ప్రిన్సిపాలుగారిని చూడకుండా)

అశ్వ: ఏమయిందో విన్నారా? రాజు ఏంచేశాడో తెలిసిందా? (వాళ్ళిద్దరూ మాట్లాడకుండా ప్రిన్సిపాలుగారివేపు చూపిస్తారు. అతడది గమనించకుండా) మాట్లాడరేమయ్యా? బికారీరావ్! నువ్వయినా మాట్లాడవేం? పక్షవాతం వచ్చిందా? (ఇలా అని ప్రక్కకు చూసేసరికి ప్రిన్సిపాలుగారు కన బడతారు. చప్పున తగ్గిపోయి, సిగ్గుపడుతూ, మెల్లగా) క్షమించండి సార్! మిమ్మల్ని చూశ్చేదు.

రామ: నెవర్‌మైండ్ అలా కూచోండి. ఏమిటంత హడావుడిగా పరుగెత్తుకు వచ్చేస్తున్నారు? ఎక్కణ్నుంచి? రాజుగారు ఏంచేశారట?

అశ్వ: మరేనండి...(తర్వాత ఏంచెప్పాలో తోచక దిక్కులు చూస్తుంటాడు.)

బికారీ; (అందుకుంటూ) పర్వాలేదు చెప్పండి. రాజుగారు సినిమాకు రానన్నారా?

సుబ్బ: (గ్రహించి) ఇంతకూ మనమనుకున్న సినిమా అయివుండదు. అంతేనా?

అశ్వ: (తేరుకుంటూ) మరేనండి. శతదినోత్సవం చేసుకుంటేగాని ఈ సినిమా ఇక్కణ్నుంచి పోదట. రాజుగారేమో చూచిన సినిమానే మళ్ళీ చూడ నన్నారు.

రామ : పర్వాలేదు. అదీ ఒకరకమైన మంచి అలవాటే. చూచిన సినిమానే, పదిసార్లు చూడదంకన్నా, ఒక్కసారి చూసి తృప్తిపడడం ఈ కాలంలో చెప్పుకోదగ్గ విషయమే.

అశ్వ : సువర్ణసుందరిని మీరు చూశారండి ?

రామ : నేనా ? నిజం చెబితే మీరు నమ్మలేరు. సినిమా చూచి అయిదుసంవత్సరాలు దాటింది. నా బదులు జోసెఫ్ వెళ్ళొస్తుంటాడు ప్రతి సినిమాకీ.

జో : ఈ హాబిట్, నాకు ఢిల్లీలో క్రికెట్‌కోచ్‌గా వున్నప్పుడు వచ్చిందదండి. దానికి ఎగ్జైనిస్ట్‌గా పోలేకుండా వున్నాను. (దూరంగా గంటకొట్టిన శబ్దం)

రామ : పీరియడ్ అయినట్లుంది జోసెఫ్ ! వెళ్ళి రాజుగార్ని నే పిలుస్తున్నానని పిల్చుకురా.

జో : య స్సార్ ! (వెళతాడు)

రామ : ఈ జో లాంటి మనుషులు నిజంగా నూటికి కోటికి, ఒకరో యిద్దరో వుంటుంటారు. మోసం చెయ్యడు, అబద్ధం ఆడడు. తనకు మించిన ఖర్చు తలపెట్టడు. లేనిపోని మర్యాదలు చూపడు. నిత్యసంతోషంగా, ఈతి బాధలు లేకుండా జీవితాన్ని గడుపుతున్నాడు.

సుబ్బ : నిజమేనండి.

రామ : నిజమే ననుకుంటే చాలదు. అలా సుఖజీవితం గడపటానికి తగిన ప్రయత్నం మనం కూడా చేయాలి. నా అనుభవం చెప్తాను వినండి. అప్పుడు విజయనగరంలో నేను ట్యూటరుగా వుంటున్నాను.

ఖికారీ : మీరు ట్యూటరుగాకూడా పనిచేశారా ?

రామ : వచ్చే, నెలజీతాన్నిచూచి మా ఆవిడ మూతి ముడుచుకొనేది. చివరకు కోపంలో ఒక్కొక్కరోజు పూలు కూడా కొనుక్కునేదికాదు. రాత్రిపూట మంచి చీర కట్టుకునేదికాదు. ఆ పరిస్థితుల్లో మీరేం చేసేవారు ? డబ్బు సంపాయించడానికి పథకాలు వేసేవారు. లాటరీలకు కట్టేవారు. అంతేగా ? నేనేం చేశానో తెలుసా ? కష్టపడి రాత్రిం బవళ్ళు చదివి యం. ఏ. కు ప్రైవేటుగా కూచున్నాను. అప్పట్నుంచీ నాకు వొకటే నమ్మకం. కష్టపడినవాడికి ఈనాటికి కాకపోతే రేపటికైనా ఫలితం దక్కితీర్తుంది.

[ఎడమవైపు గుండా రమణ్రావ్, కుడివైపుగుండా రాజా ప్రవేశిస్తారు. ఇద్దరూ ముందుగా ఒకర్నొకరు చూచుకొని కనుబొమలు చిట్లిస్తారు. ఇద్దరూ ప్రిన్సిపాలుగార్ని ఒక్కసారే చూచి]

రాజు : } మార్నింగ్ సార్ !
రమ : }

రామ : (తల ఆడిస్తూ) రండి. కూచోండి. రాజుగారూ, మీ కోసం జోను పంపించాను పిల్చుకు రమ్మని. ఎక్కడికి వెళ్ళారు రమణ్రావ్‌గారూ ?

రమ : అటు సైన్సు లాబ్‌లోకి వెళ్ళానండి.

రామ : రాజుగారిప్పుడే క్లాసునుంచి వస్తున్నట్టున్నారు? బాగా బిజీగా కన్పిస్తున్నారు! ఏమిటి విశేషం? ఇంతకూ ఇవ్వాళరాత్రికి సువర్ణసుందరికి వెళ్ళడం లేదన్నమాట !

రాజు : (గాభరాగా) సువర్ణసుందరికి పోపడమేమిటండి ?

[అశ్వత్థామ, బికారీ, సుబ్బరామయ్యల మొహాలు వెలా వెలా బోతాయి. అది ప్రిన్సిపాలుగారు చూస్తారు. అయినా గమనించనట్టుగా, కొంచెం సీరియస్‌గా]

రామ : ఆఁ! ఏంలేదు. ఇవ్వాళరాత్రికి మీరేమైనా సినిమాకు వెళుతున్నారేమోనని...

రాజు : నేను సామాన్యంగా సినిమాలు చూడనండి.

రమ : నేనూ చూడనండి. నాకు తెలుగు సినిమాలంటే పెద్ద తలనొప్పి.

రాజు : రమణ్రావ్‌గారు మంచి హాస్యంగా మాట్లాడుతుంటారండి. పిక్చర్‌ప్యాలస్‌లోకి సెకండ్ షోకి వెళుతుండగా నిన్న నేను చూశాను.

రమ : రాజు గారెందుకు వచ్చారో అక్కడికి ?

రాజు : ప్రతిరాత్రీ, పదీ పదకొండింటికి, బీడాగి, కిల్లీ వేసుకోంది నాకు నిద్ర పట్టదండి! ఇంతకూ రమణ్రావుగారు సినిమా చూశానంటారో, లేదో ?

రమ : ఏదో హిందీ సినిమాకదా అని టిక్కట్టు కొనుక్కున్నానండి, తీరా చూస్తే తెలుగుసినిమా అయింది. చూస్తూ చూస్తూ రూపాయిపావలాపెట్టి కొన్న టిక్కెట్టూ, వునూరుమంటూ పారేయలేక, విధిలేక, ఇహ ఆ ముదనష్టపు తెలుగుసినిమాకు వెళ్ళవలసి వచ్చింది.

రామ : ఏలా అయినా రమణ్రావ్‌గారు డబ్బుదగ్గర గట్టిమనిషి.

(అందరూ నవ్వుతారు. రమణ్రావుగారి మొహం ఎఱ్ఱబడుతుంది.)

రమ : నాదే ముందండి ? నా గట్టితనమూ సరే, నేనూ సరే! ఆమాటకొస్తే రాజుగారిని చెప్పుకుని మరొహర్ని చెప్పుకోవాలి. ఇవ్వాళ సాయింత్రం ఆబీదదానికి దానంవేసే పదిరూపాయలూ ససేమిరా వెయ్యనుగాక వెయ్యనని అందర్తో అంటున్నారండి.

రాజు : నేను అంటుండగా మీరు విన్నారా ?

రమ : గోడలకు చెవులున్నాయి. ఎంతమంది లేరు నిజాన్ని వెల్లడించటానికి?

రాజు : ఎప్పుడూ కూడా విన్నమాటలనుబట్టి నిర్ణయాలకు రాకండి. అది చాలా తప్పు. చాలా ప్రమాదం కూడా!

రమ : అయితే మీరు ఆ బీదదానికి పదిరూపాయలు యియ్యడానికి సిద్ధంగా వున్నారా?

రాజు : ఏం మీరు సిద్ధంగా లేరా?

రామ : ఏమండీ! మనమంతా చదువుకున్నవాళ్ళం. నాగరికులం. అంతోయింతో సంఘంలో గౌరవముంది మనకు. భగవంతుని దయవలన కూడూ, గుడ్డకుకూడా లోపంలేదు. ఇటువంటి స్థితిలోనే.—ఒక బీదదానికి; కట్ట దానికి గుడ్డలేదు. తినడానికి తిండిలేదు, ఎక్కడో పరుల దయాధర్మాల మీద బ్రతుకుతున్నది. ముగ్గురుబిడ్డలను పోషించాలి;—అటువంటి బీద దానికి ఒక్క పదిరూపాయలు, వందలూ వేలూ కాదు. వెధవ పదిరూపాయలు దానం చేయడానికి మీరిలా బాధపడుతున్నారే, సంశయిస్తున్నారే, నేనేమనుకోను?

రమ : అబ్బే! బాధేమీ లేదండీ! నావంతు నేనీయడానికి సిద్ధంగానే వున్నాను. మిగిలినవారి సంగతే అనుమానంగా వుంది.

రామ : రాయలసీమ కరువు జ్ఞాపకముందా మీకు? వేలకువేలు జనం కేవలం జీవనోపాధికోసం, తరలి మైళ్ళకుమైళ్ళు వున్నవూరు విడిచి నడిచి వెళ్ళేవారు. భార్యా బిడ్డలతోటి ఆ సమయంలో ఒకవింత జరిగింది. ఆ సమయంలోనే, ఇంట్లో చెప్పకుండా, నా జీతంలోంచి, సగానికి సగం మణియార్డరు చేసేశాను రామకృష్ణ సేవానిధికి. నాకు చెబితే నేను వొప్పుకోనేమోనని. ఈ సంగతి తెలీక, మా ఆవిడ వో వంద పంపింది. మా పెద్దపిల్లవాడు తన గడియారం పంపించాడు. మా అమ్మాయి తన చీరల్లో సగానికిపైగా దానం చేసింది. నేనే ఆశ్చర్యపోయాను వారి వితరణనుచూసి. వెధవది! దిక్కులేని పేదదానికి పది రూపాయలు ఇయ్యలేని మనస్తత్వం అవుతున్నది ఈ కాలంలో.

రాజు : అదికాదండి. నామటుకు నాకూ అభ్యంతరంలేదు. మిగిలినవారికే కొంచెం 'ఇది' గా ఉంది.

రామ : అదంతా నా కనవసరం. మీ ఇద్దరికీ నేనీపని వినియోగిస్తున్నాను. ఆ పేదదానిమీద సానుభూతి వుండి ఆ డబ్బు 'కలెక్టు'చేసి ఇస్తారా? మంచిదే. లేదా? అది దాని అదృష్టం. ఆ మీదట దాని ప్రాప్తం. మీ యిష్టం.

రాజు
రమణ } అలాగే యిస్తామండి !!

(అశ్వత్థామ, బికారీ, సుబ్బరామయ్యలు మొహ మొహాలు చూచుకుంటారు)

రాజు : ఏమండీ ! ఒక్క మనవి. అందరూ స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్ కావాలను కుంటున్నారు.

రామ : అందరూ అంటే ఎవరెవరు ?

రాజు : అందరూ నండి !

రామ : ఆ అందర్లో రమణ్రావ్ గారుకూడా వున్నారా ? వారికీ ఈ క్లబ్బులూ, పేకాటలూ కావాలా ?

రమ : నా కక్కర్లేదండి, నాకు సాయంత్రంపూట తీరుబడి వుండదు

రామ : (మిగిలినవారిని చూస్తూ) ఏమండీ ? మీకూ కావాలా ఈ క్లబ్బులు ?

అశ్వ :
బికా : } (కసిగా) అక్కర్లేదండి ! :
సుబ్బ :

రామ : చూశావా రాజూ ! నీ కిక్కడికి పరిస్థితులు తెలీవు. చిన్నవాడివి. ఆవేశం బాగావుంది. అనుభవం లేదు. ఎవరో ఒకరిద్దరు మాటవరుసకు నవ్వుతూ అనివుంటారు 'మాకు క్లబ్బు కావాలి' అని. అప్పుడే నేనున్నానంటూ నడుం బిగించావు.

రాజు : స్టాఫ్ మెంబర్లు ఇంకా వున్నారుకదండీ, వాళ్ళను కూడా కనుక్కొంటే....

రామ : సరే ! నీ కోరికమాత్రం ఎందుకు కాదనాలి ? అశ్వత్థామగార్ని, బికారీ రావునూ, సుబ్బరామయ్యగార్ని, ఈ విషయాన్ని పరిశీలించడానిక్గాను వో కమిటీగా నియమిస్తున్నాను. రమణ్రావుగా రీకమిటీకి చెయిర్మన్. మన రాజుగారు దీనికి శెక్రటరీ. ఈ సంఘం చెయ్యవలసిన పనులేమిటో తెలుసా ? రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఫ్రేం చెయ్యాలి. చందా ఎంత వుంటే మంచిదో ఆలోచించాలి. సంఘానికి బిల్డింగ్ విషయం పరిశీలించాలి. మెంబర్లనందర్నీ కలుసుకోండి, ఆలోచనలు జరపండి.

జో : డాక్టర్‌సార్, ఫోనుకాల్ రేమి.

రామ : కమింగ్. (నవ్వుతూ) నే చెప్పినమాటలను గురించి ఆలోచిస్తారుకదూ ? మర్చిపోకండి. ఒకటి, రెండు నెలల్లో ఈ కమిటీ తనపనిని ఎంతవరకు చేసిందీ నాకు రిపోర్టు చెయ్యండి. విష్ యు సక్సెస్. (వెళ్ళిపోతాడు)

(పేలవమైన నిశ్శబ్దం. ఎవరి మొహానా నెత్తురుచుక్క లేదు.)

రమ : (మెల్లగా తలెత్తి, రాజువేపుచూస్తూ) యూ.... యూ.... అర్ ఎ. ల. యర్.

రాజు : (కసిగా) షటప్. ఐ నో యు వెరీ....వెల్.

బికారీ : మీరంతా మోసగాళ్ళు....పిరికిపందలు.

రమ : డోంట్ టాక్. ఎవరి నిజస్వరూపాలు వారే బయటపెట్టుకున్నారు.

సుబ్బు : (ఎగతాళిగా) మంచిది. మేమే పిరికిపందలం ఒప్పుకుంటున్నాం. మరి మీరో ?

అశ్వ : వారా, వినాయకులు, అవకాశవాదులు.

సుబ్బు : అహహ....హహ. ..హ :

రాజు : మీరు మమ్ములను పావులుగా ఉపయోగించుకున్నారు. మీమీ ఆలోచనలకు మేము పాత్రలు కావలసి వచ్చింది. యూ రోగ్స్—

జో : మాష్టర్స్ ! క్వారల్ చెయ్యకండి. చెయకండి సార్, మనమంతా సివిలైజుడ్ పీపుల్ సార్, సార్....సార్...

రాజు : (పెద్దగా, వెర్రిగా) కాదు....కాదు....మనం సివిలైజ్డ్ కాదు. సిఫిలైజ్డు మనమంతా సిఫిలైజ్డు పీపుల్ ! ! అవును. సిఫిలైజ్డు ! ! ! దానిఅర్థం ఇప్పుడు బాగా తెలుస్తున్నది. (మిగిలినవారంతా, వికృతంగా, పిచ్చిగా, నవ్వుతుండగా)

— తెర —

